AKANDA BHOOMI
RNI : APTEL/2022/84042



పదేళ్లలో ఏపీ రూపురేఖలు మారిపోతాయ్

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య
సంచలన దినపత్రిక



బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి


సంపుటి : 03 సంచిక : 244 చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, గురువారం 16-10-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## యుద్ధం ఆపకుంటే ఉక్రెయిన్‌కు తొమహాక్‌లు ఇస్తాం

రష్యాకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

ఉక్రెయిన్‌కు ఈ ఆయుధాలు అందాలని రష్యా కోరుకోదని వ్యాఖ్య



వాషింగ్టన్: ఉక్రెయిన్‌తో సుదీర్ఘకాలంగా చేస్తున్న యుద్ధాన్ని రష్యా వెంటనే ఆపకుంటే తాము ఉక్రెయిన్‌కు అత్యంత శక్తిమంతమైన దీర్ఘశ్రేణి క్షిపణులైన తొమహాక్‌లు అందిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. మిగతా 2లో

## చైనాను అడ్డుకోవడానికి భారత్ మద్దతు కావాలి: స్కాట్ బెసెంట్

అమెరికా, చైనా మధ్య టారిఫ్‌ల కారణంగా ట్రేడ్ వార్ కొనసాగుతోంది.

అరుదైన ఖనిజాలపై చైనా ఆధిపత్యం విషయంలో అమెరికా ఆందోళన వ్యక్తం చేస్తోంది.




వాషింగ్టన్: అమెరికా, చైనా మధ్య టారిఫ్‌ల కారణంగా ట్రేడ్ వార్ కొనసాగుతోంది. అరుదైన ఖనిజాలపై చైనా ఆధిపత్యం విషయంలో అమెరికా ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో చైనాకు వ్యతిరేకంగా భారత్ మద్దతు ఇవ్వాలని ఆశిస్తున్నట్లు అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## డేటా సెంటర్ అంటే ఏమిటో లోకేశ్ కు తెలుసా?




- నకిలీ మద్యం కేసులో సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్
- డేటా సెంటర్‌పై మాజీ మంత్రి అమర్‌నాథ్‌తో చర్చకు లోకేశ్ సిద్ధమా అని సవాల్
- వైసీపీ ప్రభుత్వంలో ఎంతో అభివృద్ధి చేశామన్న భరత్

రాష్ట్రంలో కలకలం రేపుతున్న నకిలీ మద్యం వ్యవహారంపై వైసీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్ తీవ్ర స్థాయిలో స్పందించారు. మిగతా 2లో

కొల్లేరు లేక్ మేనేజ్మెంట్ అథారిటీ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్న పవన్ కల్యాణ్

విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ చారిత్రాత్మక ముందడుగు

విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుపై పవన్ కల్యాణ్ హర్షం

ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబులకు ప్రత్యేక ధన్యవాదాలు

గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ బృందానికి అభినందనలు

రాష్ట్రవ్యాప్తంగా చిత్తడి నేలల గుర్తింపు, సంరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రణాళికకు శ్రీకారం చుట్టింది. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, అటవీ మరియు పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ మంగళగిరిలో జరిగిన స్టేట్ వెట్ ల్యాండ్ అథారిటీ సమావేశంలో కీలక నిర్ణయాలను ప్రకటించారు.

రాష్ట్రంలో 16 చిత్తడి నేలల గుర్తింపు

## చిత్తడి నేలలను అనుసంధానిస్తూ భారీ పర్యాటక ప్రాజెక్టులు

రాష్ట్రంలో 16 చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియ

15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడిని స్వాగతించిన జనసేనాని

రాష్ట్రంలో భారీగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం

ఇది రాష్ట్ర, దేశ చరిత్రలో ఒక గొప్ప ముందడుగు

రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 16 చిత్తడి నేలలను అధికారికంగా గుర్తించే ప్రక్రియ ప్రారంభమైందని పవన్ కల్యాణ్ వెల్లడించారు. మిగతా 2లో



## వైసీపీ కోడిగుడ్డు తెస్తే.. టీడీపీ గూగుల్ తెచ్చింది




- గూగుల్ సంస్థ ఆంధ్రప్రదేశ్ రావడం గర్వ కారణమని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు.
- వైసీపీ కోడిగుడ్డు తెస్తే.. టీడీపీ గూగుల్‌ను తెచ్చిందన్నారు.
- యంగెస్ట్ స్టేట్‌గా ఉన్న ఆంధ్రప్రదేశ్ నేడు గూగుల్ రాకతో హైఎస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ స్టేట్‌గా మారిందన్నారు.

## రాత్రికి రాత్రే హడావిడి చేయాల్సిన అవసరం ఏమొచ్చింది?

కేసీఆర్ పేరు చెప్పి బతకాలనే ఉద్దేశం నాకు లేదు. 'ఆంధ్రవాళ్ల కోసం ఈ ప్రభుత్వం తలవంచింది. ఆంధ్రోళ్లకు ఎట్ల ఉద్యోగాలు ఇస్తారన్న విషయాన్ని అందరూ గమనించాలి. గ్రూప్-1 ఉద్యోగాలు కచ్చితంగా అమ్ముకొని అవినీతికి పాల్పడ్డారు. కాకపోయిన సరే రేపు ఈ విషయం బయటపడుతుంది' అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.



'ఆంధ్రవాళ్ల కోసం ఈ ప్రభుత్వం తలవంచింది. ఆంధ్రోళ్లకు ఎట్ల ఉద్యోగాలు ఇస్తారన్న విషయాన్ని అందరూ గమనించాలి. గ్రూప్-1 ఉద్యోగాలు కచ్చితంగా అమ్ముకొని అవినీతికి పాల్పడ్డారు. కాకపోయిన సరే రేపు ఈ విషయం బయటపడుతుంది' అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. గ్రూప్ -1లో జరిగిన అక్రమాలపై విద్యార్థులతో చర్చించేందుకు చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీకి కవిత వెళ్లగా.. లోపలికి వెళ్లకుండా ఆమెను పోలీసులు అడ్డుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసులకు వ్యతిరేకంగా జాగృతి నాయకుల నినాదాలు చేశారు. లైబ్రరీ గేటు వద్దనే బైఠాయించి ఆందోళనకు దిగారు. గేటు వద్దనే మిగతా 2లో

హుస్నాబాద్ తిరుమల గార్డెన్‌లో బ్లాక్ కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ పరిశీలకురాలు జ్యోతి రాథోలే, రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా కార్యకర్తలకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు.

హైదరాబాద్‌కు చెందిన ఐపీఎస్ అధికారి పూరణ్ ఉన్నత అధికారుల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకోవడం బాధకరమని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు.

వారం రోజులు గడుస్తున్న కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని ఆరోపించారు.

ఎవరు ఎన్ని కుట్రలు చేసినా జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు.

ప్రజలంతా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ వంటి కార్యక్రమాలు చేపడుతూ ప్రజలను చైతన్య పరుస్తుంటే దేశంలో అధికారంలో ఉన్న పార్టీ ఓటు తొలగించే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు.

## ఓటు చోరీపై రాహుల్ గాంధీ ఆధారాలతో సహా బయటపెట్టినా కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదు

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

బీఆర్ఎస్, బీజేపీపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం..

రాజకీయ వేదికలపై ఏడుపులు ఏడవడం మంచి పద్ధతి కాదు

ప్రజలంతా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



సిద్దిపేట: హుస్నాబాద్ తిరుమల గార్డెన్‌లో బ్లాక్ కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ పరిశీలకురాలు జ్యోతి రాథోలే, రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.. మిగతా 2లో

## కేంద్రం పై మహేష్ గౌడ్ తప్పుడు స్టేట్ మెంట్లు ఇవ్వడం సరికాదు ఎంపీ అర్వింద్



- వాస్తవాలు తెలుసుకోకుండా కేంద్రంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తప్పుడు స్టేట్ మెంట్లు ఇవ్వడం సరికాదని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు.
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను కాంగ్రెస్ సరిగ్గా చేయకుండా డ్రామాలాడుతోందని తెలిపారు.
- ఈ అంశంలో బీజేపీని కార్నర్ చేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

వాస్తవాలు తెలుసుకోకుండా కేంద్రంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తప్పుడు

## ఉగ్రవాదం నుంచి, వ్యవస్థీకృత నేరాల నుంచి భారత్ ను కాపాడే బలమైన కవచం ఇది




- హర్యానాలోని మానేసర్‌లో ఎన్ఎస్‌జీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- అయోధ్యలో కొత్తగా ఎన్ఎస్‌జీ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు అమిత్ షా ప్రకటన
- ప్రధాని మోదీ హయాంలో జీరో టెర్రరిజం పాలసీ అనుసరిస్తున్నాం

## ప్రధాని మోదీ పర్యటనను గ్రాండ్ సక్సెస్ చేద్దాం

శ్రీశైలం, కర్నూలులో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న ప్రధాని

పర్యటనను విజయవంతం చేయాలని నేతలకు సీఎం చంద్రబాబు పిలుపు

గూగుల్ రాక వెనుక ప్రధాని, కేంద్ర మంత్రుల చొరవ ఉందన్న ముఖ్యమంత్రి

రూ.13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్న మోదీ మిగతా 2లో



## ఫేక్ గాళ్ల కుట్రలు.. లై డిటెక్టర్ టెస్టుకి రెడీ

నా ఫోన్‌ను సీఎం చంద్రబాబు, లోకేశ్‌లకు ఇస్తా

రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న జనార్దన్ రావు విచారణలో సంచలన విషయాలు బయటపెడుతున్నాడు.

తాజాగా, తాను మాజీ మంత్రి జోగి రమేశ్ తో జరిపిన వాట్సాప్ చాట్‌ను కూడా బయటపెట్టడం హాట్ టాపిక్‌గా మారింది.



## యుద్ధం ఆపకుంటే ఉక్రెయిన్‌కు తొమహాక్‌లు ఇస్తాం

ఆయన ఇజ్రాయెల్‌కు వెళ్తూ తన విమానం ఎయిర్‌ఫోర్స్ వన్‌లో మీడియా ప్రతినిధులతో ముచ్చటించారు. 'ఈ యుద్ధానికి ముగింపు పలకకుంటే నేను వారికి (ఉక్రెయిన్) తొమహాక్‌లు అందజేస్తాను. తొమహాక్‌లు చాలా ప్రత్యేకమైనవి, శక్తిమంతమైనవి, ప్రభావవంతమైనవి. నిజంగా చెప్తున్నా ఉక్రెయిన్ చేతికి ఇలాంటి ఆయుధాలు అందటం రష్యాకు అస్సలు మంచిది కాదు. ఉక్రెయిన్‌కు తొమహాక్‌లు ఇచ్చే అవకాశాలు తక్కువగానే ఉన్నాయి. కానీ, యుద్ధాన్ని ముగించేందుకు అదే సరైన పని. ఇలాంటి పరిస్థితి రావాలని రష్యా కోరుకోదనే అనుకుంటున్నా. ఈ అంశంపై నేను రష్యాతోనూ మాట్లాడే అవకాశాలు లేకపోలేదు'అని ట్రంప్ పేర్కొన్నారు. ఆయన ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీతో ఫోన్‌లో మాట్లాడారు. ఆ సందర్భంగా ఉక్రెయిన్‌కు తొమహాక్ క్షిపణులు అందజేసేందుకు సిద్ధమని చెప్పినట్లు ట్రంప్ వెల్లడించారు. ఉక్రెయిన్‌పై కీలకమైన ఆయుధాలు వాడకుండా రష్యాపై కూడా తాను ఒత్తిడి తీసుకురాగలనని పేర్కొన్నారు. కాగా, ఉక్రెయిన్‌కు తొమహాక్ క్షిపణులు అందిస్తే రష్యా- అమెరికా మధ్య సంబంధాలు దారుణంగా దెబ్బతింటాయని పుతిన్ ఇటీవలే హెచ్చరించారు.

### చైనాను అడ్డుకోవడానికి భారత్ మద్దతు కావాలి: స్కాట్ బెసెంట్

ఇదే సమయంలో చైనాను టార్గెట్ చేసి.. ప్రపంచ పంపిణీ వ్యవస్థలపై చైనా గురిపెట్టిందని ఆరోపణలు గుప్పించారు.అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ తాజాగా ఫాక్స్ న్యూస్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..'అ?మెరికా ప్రపంచ శాంతి, ఆర్థిక స్థిరత్వం కోసం కృషి చేస్తోంది. ఇదే సమయంలో చైనా ప్రపంచంలో వార్ ఎకానమీకి ఫైనాన్స్ చేస్తోందని ఆరోపించారు. అరుదైన ఖనిజాల ఉత్పత్తి, సరఫరాపై చైనా పెంచుకుంటున్న ఆధిపత్యాన్ని అడ్డుకోవడంలో భారత్, యూరోపియన్ దేశాలు అమెరికాతో కలిసి నడవాలని పిలుపునిచ్చారు. అయితే, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఆధునిక సాంకేతిక పరికరాలు, ఎలక్ట్రిక్ వాహనాలు, రక్షణ సామగ్రి తయారీలో ఈ ఖనిజాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. చైనా ఈ వనరులలో దాదాపు 70% సరఫరాను నియంత్రిస్తుండటంతో, అమెరికా దీనిని వ్యూహాత్మక ముప్పుగా చూస్తోంది. ఇక, అక్టోబర్ 9 నుంచి అరుదైన ఖనిజాల ఎగుమతులకు అనుమతులు తప్పనిసరి చేస్తూ చైనా నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.అయితే.. ఆయన మాటల్లో స్పష్టంగా చైనాపై వ్యతిరేక ధోరణి కనిపించింది.

## కేంద్రం పై మహేష్ గౌడ్ తప్పుడు స్టేట్ మెంట్లు ఇవ్వడం సరికాదు ఎంపీ అర్వింద్

స్టేట్ మెంట్లు ఇవ్వడం సరికాదని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు.నిజామాబాద్ బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను కాంగ్రెస్ సరిగ్గా చేయకుండా డ్రామాలాడుతోందని తెలిపారు. ఈ అంశంలో బీజేపీని కార్నర్ చేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పరిస్థితి రోజు రోజుకూ దిగజారిపోతోందన్నారు. జిల్లాలో ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి పర్యటించినా వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులకు నయా పైసా నష్టపరిహారం ప్రకటించలేదని, ఆయన పర్యటనతో జిల్లాకు ఒరిగిందేం లేదన్నారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న మాధవనగర్, మామిడిపల్లి, అర్సపల్లి, ఆర్ఓబీ నిధులను కేంద్రం ఎప్పుడో డిపాజిట్ చేసిందన్నారు. ఆర్ఓబీ నిధులు కేంద్రం ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వాళ్ల అవసరాలకు వాడుకుందని అర్వింద్ విమర్శించారు.దీపావళి వరకు ప్రభుత్వానికి సమయమిస్తున్నానని.. అప్పటి వరకు ఆర్ఓబీలకు నిధులను విడుదల చేయాలని ఎంపీ అర్వింద్ తెలంగాణ సర్కార్ కు డెడ్ లైన్ విధించారు.

## ఉగ్రవాదం నుంచి, వ్యవస్థీకృత నేరాల నుంచి భారత్ ను కాపాడే బలమైన కవచం ఇది

ఉగ్రవాదం, వ్యవస్థీకృత నేరాలకు వ్యతిరేకంగా నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ) దేశానికి ఒక బలమైన రక్షణ కవచంలా పనిచేస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసించారు. హర్యానాలోని మానేసర్‌లో మంగళవారం జరిగిన ఎన్ఎస్‌జీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పించిన భద్రతా సిబ్బందికి ఆయన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అమిత్ షా కీలక ప్రకటన చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో ఎన్ఎస్‌జీ కొత్త హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ముంబై, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్, అహ్మదాబాద్, జమ్మూలలో హబ్‌లు ఉండగా, అయోధ్యతో వాటి సంఖ్య ఏడుకు చేరుకుంటుందని వివరించారు. దీనివల్ల ఉగ్రవాద ముప్పును వేగంగా ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని ఆయన అన్నారు.అక్షరధామ్ ఆలయంపై దాడి, 26/11 ముంబై దాడులు, పలు బందీల విముక్తి ఆపరేషన్ల వంటి క్లిష్టమైన సమయాల్లో ఎన్ఎస్‌జీ చూపిన ధైర్యసాహసాలను ఆయన గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం 'జీరో టెర్రరిజం' విధానాన్ని అనుసరిస్తోందని అమిత్ షా స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు 2019 నుంచి యూఏపీఏ, ఎన్ఐఏ చట్టాలకు సవరణలు, టెర్రర్ ఫండింగ్‌ను అరికట్టేందుకు ఈడీ, పీఎంఎల్ఏకు అధికారాలు, పీఎఫ్ఐపై నిషేధం వంటి అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు.సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్, ఆర్టికల్ 370 రద్దు వంటి చర్యలతో ఉగ్రవాదుల వెన్ను విరిచామని ఆయన పేర్కొన్నారు.

## వైసీపీ కోడిగుడ్డు తెస్తే.. టీడీపీ గూగుల్ తెచ్చింది

గూగుల్ సంస్థ ఆంధ్రప్రదేశ్ రావడం గర్వ కారణమని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరంలో స్థానిక ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ.. వైసీపీ కోడిగుడ్డు తెస్తే.. టీడీపీ గూగుల్‌ను తెచ్చిందన్నారు. యంగెస్ట్ స్టేట్‌గా ఉన్న ఆంధ్రప్రదేశ్ నేడు గూగుల్ రాకతో హైఎస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ స్టేట్‌గా మారిందన్నారు. గతంలో బొబ్బట్లు, అప్పడాలు, పచ్చళ్లు కంపెనీలను తీసుకొచ్చిన వారికి ఐటి కంపెనీ విలువ ఏం తెలుసంటూ వైసీపీ నేతలకు ఆయన చురకలంటించారు.కాల్ సెంటర్‌లు కూడా తీసుకురాలేని మాజీ మంత్రి డేటా సెంటర్ గురించి మాట్లాడడం విచిత్రంగా ఉందని వైసీపీ నేతను ఎద్దేవా చేశారు. అమెరికాలోని లౌడన్ కౌంటీ లాగా ఏపీకి గూగుల్ రాకతో టెక్ - ఎకానమిక్ పవర్ హౌస్‌గా విశాఖపట్నం మారబోతోందంటూ సంతోషం వ్యక్తం చేశారు. 20 లక్షల ఉద్యోగాలను మంత్రి లోకేష్ ఇస్తున్నారని.. వాటిని అడ్డుకోవడమే పనిగా వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారంటూ మండిపడ్డారు.గూగుల్ రాకను వ్యతిరేకిస్తున్నారో, స్వాగతిస్తున్నారో స్పష్టంగా చెప్పాలంటూ వైసీపీ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. రూ. 5 వేల కోట్లు టర్నోవర్ ఉండే కేడీసీసీ బ్యాంక్‌కు తాను చైర్మన్ అయిన తర్వాత.. రూ. 9 వేల కోట్లకు పెంచి దేశంలోనే నెం.1 స్థానంలో నిలిపానని ఆయన వివరించారు.కానీ 12 మంది డీసీసీబీ చైర్మన్‌ల పదవీ కాలాన్ని జగన్ రెడ్డి పొడిగించి తన పదవిని మాత్రం రెన్యూవల్ చేయ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాష్ట్రాభివృద్ధిపై జగన్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి అది అంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు.

## డేటా సెంటర్ అంటే ఏమిటో లోకేశ్ కు తెలుసా?

ఈ కేసుపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణపై తమకు నమ్మకం లేదని, వెంటనే సీబీఐ విచారణకు ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు జనార్దన్ పోలీసు కస్టడీ తర్వాత మాట మార్చాడని భరత్ ఆరోపించారు. ఈ నెల 6వ తేదీన విడుదల చేసిన వీడియోలో ఎవరి పేరూ చెప్పని నిందితుడు, కస్టడీ అనంతరం జోగి రమేశ్ పేరు చెప్పడం వెనుక కుట్ర ఉందని అన్నారు. మూడు నెలలుగా ఈ దందా కొనసాగుతోందని ఐపీఎస్ అధికారులే చెబుతున్నారని, అమలాపురం, పాలకొల్లు, ఏలూరు, అనకాపల్లి ప్రాంతాల్లో నకిలీ మద్యం బయటపడిందని ఆయన గుర్తుచేశారు.అదే సమయంలో, మంత్రి నారా లోకేశ్ తీరుపై కూడా భరత్ విమర్శలు గుప్పించారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. అయన, రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ శాఖల అధికారులతో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల విద్యార్థుల సంక్షేమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం క్రింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతుల అమలుపై పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు. ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలని, సమస్యల పరిష్కారంపై ఆయా పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## పదేళ్లలో ఏపీ రూపురేఖలు మారిపోతాయ్

ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రజాప్రతినిధుల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉమ్మడి కృష్ణాజిల్లాలో 16 సీట్లు టీడీపీకి పట్టం కట్టారని.. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా అంతా కలిసి పని చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలతో పాటు, ఏపీలోనూ పార్టీని ప్రజలకు మరింత చేరువ చేసేలా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించామని తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ డేటా సెంటర్‌కు విశాఖ వేదిక కావడం గొప్ప విషయమని.. అమెరికా తర్వాత ఏపీకే ఈ డేటా సెంటర్ రాబోతుందని తెలిపారు. సముద్ర గర్భం ద్వారా కేబుల్ వేసి, ప్రపంచం మొత్తం లింక్ చేయబోతున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి వల్ల తెలుగు వాడి ప్రతిష్ట విశ్వ వ్యాప్తం అవుతోందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఐటీ విప్లవం తీసుకు వచ్చినప్పుడు చంద్రబాబును అందరూ విమర్శించారని గుర్తుచేశారు.

## ఓటు చోరీపై రాహుల్ గాంధీ ఆధారాలతో సహా బయటపెట్టినా కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదు

హైదరాబాద్‌కు చెందిన ఐపీఎస్ అధికారి పూరణ్ ఉన్నత అధికారుల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకోవడం బాధకరమని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజులు గడుస్తున్న కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓట్లు గల్లంతు చేసే సన్నాహానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. దీనిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ధి కోసం మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు బీఆర్ఎస్ అభ్యర్థి సునీతను ఎన్నికల ప్రచారంలో కన్నీరు కార్పిస్తూ.. ప్రచారం చేయిస్తున్నారని విమర్శించారు. రాజకీయ వేదికలపై ఏడుపులు ఏడవడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. కేటీఆర్, హరీష్ రావులు తమ రాజకీయాల కోసం సునీతను ఇబ్బంది పెడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు.ఓటు చోరీకి పాల్పడుతున్న అంశాన్ని సాక్షాత్తు రాహుల్ గాంధీ ఆధారాలతో సహ బయట పెట్టినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకుండా దేశవ్యాప్తంగా ఉన్న ఉత్తరప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రంలో బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న లక్షల ఓట్లను తొలగించి ఓటు చోరీకి పాల్పడి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నదని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. హుస్నాబాద్ పట్టణంలో ఓటు చోరీపై నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. అనభేరి చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ... ప్రజలంతా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ వంటి కార్యక్రమాలు చేపడుతూ ప్రజలను చైతన్య పరుస్తుంటే దేశంలో అధికారంలో ఉన్న పార్టీ ఓటు తొలగించే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు.4 రాష్ట్రాల్లో దొంగ ఓట్లు ఎక్కించుకొని ఎన్నికల ఫలితాలు తారుమారు చేస్తున్నారని అన్నారు. ఓటు చోరీ పై రాహుల్ గాంధీ ఆధారాలతో సహా బయటపెట్టిన కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాల్సింది పోయి రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా విచారణకు ఆదేశించే పరిస్థితి నెలకొందన్నారు. చండీగఢ్ లో పనిచేసే హైదరాబాదుకు చెందిన ఐపిఎస్ పురన్ కుమార్ వేధింపులకు ఆత్మహత్య చేసుకుంటే ఇంతవరకు ఎవరి మీద చర్యలు తీసుకోకపోవడం ఎందుకో చెప్పాలన్నారు. ఓటు చోరీపై యువజన కాంగ్రెస్ నాయకులు ప్రతి ఇల్లును తిరిగి ఓటు ఉందో లేదో చూడాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంకు చెందిన ప్రజలంతా ఓటు చోరీపై సంతకాల సేకరణ చేపట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్‌లో జరిగిన నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఏఐసీసీ పరిశీలకురాలు జ్యోతి రాతోలే, చొప్పదండి ఎమ్మెల్యే సత్యం పాల్గొన్న ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడికి అధికారం ఇవ్వాలనే కొత్త విధానాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకు వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పదవులు బలంగా ఉండాలంటే పార్టీ బలోపేతానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పదవుల్లో ఉండడం గొప్ప కాదని, కాంగ్రెస్ పదవుల్లో ఉన్న లీడర్ తమ బూతులో గెలవాలని, అప్పుడే ఆ లీడర్ యొక్క బలం నిరూపణ అవుతుందని పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో చూపాలని కార్యకర్తలకు సూచించారు.

## చిత్తడి నేలలను అనుసంధానిస్తూ భారీ పర్యాటక ప్రాజెక్టులు

దేశ దక్షిణ భారత చరిత్రలో ఇదే మొదటిసారి ఇంత పెద్ద ఎత్తున చిత్తడి నేలలు గుర్తింపు పొందుతున్నాయని చెప్పారు.

సోంపేటలో ఎకో టూరిజం కారిడార్

సోంపేట, తవిటి మండలాల పరిధిలో ఉన్న పెద్ద బీల, చిన బీల, తుంపర చిత్తడి నేలలను అనుసంధానిస్తూ పర్యాటక కారిడార్‌గా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఎకో టూరిజాన్ని ప్రోత్సహించి, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని వివరించారు.

పక్షి సంరక్షణ కేంద్రాలు

అనంతపురం జిల్లాలోని వీరాపురం, రాజమండ్రి సమీపంలోని పుణ్యక్షేత్రం చిత్తడి నేలల్లో ప్రత్యేక పక్షి సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అరుదైన పక్షి జాతుల సంరక్షణతోపాటు పర్యాటకులను ఆకర్షించే విధంగా ఈ ప్రాజెక్టులు రూపుదిద్దుకుంటాయని తెలిపారు.

కొల్లేరు సరస్సు పరిరక్షణపై దృష్టి

రాష్ట్రంలోనే అతిపెద్ద రాంసర్ గుర్తింపు పొందిన కొల్లేరు చిత్తడి నేల పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 'కొల్లేరు లేక్ మేనేజ్‌మెంట్ అథారిటీ' ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అటవీ శాఖకు పవన్ కల్యాణ్ సూచించారు.

చిత్తడి నేలల భౌగోళిక గుర్తింపు వేగవంతం

రాష్ట్రవ్యాప్తంగా 23,450 చిత్తడి నేలల భౌగోళిక సరిహద్దుల గుర్తింపు జరుగుతోందని తెలిపారు. వీటిలో 99.3 శాతం నేలలకు డిజిటల్ గుర్తింపు పూర్తయిందని, ఈ నెల 28 లోపు భౌతిక సరిహద్దుల గుర్తింపు పూర్తి చేయాలని ఆదేశించారు.

పర్యావరణ పరిరక్షణే భావితరాల భవిష్యత్తు

"చిత్తడి నేలల సంరక్షణ భావితరాల భవిష్యత్తుకు అవసరం. ఇవి భూగర్భ జలాల నిల్వ, వర్షాకాల ప్రవాహ నియంత్రణ, జీవ వైవిధ్య పరిరక్షణకు కీలక పాత్ర పోషిస్తాయి. అదే సమయంలో ఎకో టూరిజం ద్వారా ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుంది" అని పవన్ కల్యాణ్ అన్నారు.ఈ సమావేశంలో సీసీఎల్ఏ జయలక్ష్మి, పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, అటవీ శాఖ సలహాదారు మల్లికార్జునరావు, ఏపీసీసీఎఫ్ శాంతిప్రియ పాండే, ప్రత్యేక కార్యదర్శి ఎస్. శరవణన్, డబ్ల్యుడబ్ల్యుఎఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి ఫరిదా థంపాల్, శాస్త్రవేత్తలు రామ సుబ్రహ్మణ్యన్, డాక్టర్ గోల్డిన్ ఖుద్రోస్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో గూగుల్ సంస్థ భారీ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుండటంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, గూగుల్ మధ్య కుదిరిన ఈ ఒప్పందం ఒక చారిత్రాత్మక ముందడుగు అని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో భారతదేశంలోనే మొట్టమొదటి గిగావాట్-స్కేల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డేటా సెంటర్‌ను విశాఖలో స్థాపించనుండటం రాష్ట్రానికి, దేశానికి గర్వకారణమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ పరిణామం డిజిటల్ రంగంలో భారతదేశ స్థానాన్ని ప్రపంచ స్థాయిలో మరింత బలోపేతం చేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కీలక ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో ఆవిష్కరణలు వేగవంతం అవుతాయని, యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని పవన్ కల్యాణ్ అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో యువ నిపుణులకు సాధికారత లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి మార్గనిర్దేశం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, దీనిని సాకారం చేసేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు పవన్ కల్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ లకు కూడా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏఐ భవిష్యత్తు నిర్మాణానికి కట్టుబడి ఉన్న గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్, థామస్ కురియన్ సహా గూగుల్ క్లౌడ్ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఉందా?లేదా? అని మాజీ మంత్రి హరీశ్ రావు సూటి ప్రశ్న వేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టు పీఎఫ్ఆర్ టెక్నో ఎకనామికల్ అప్రైజల్ కోసం వచ్చిందని, అనుమతుల ప్రక్రియ ప్రోగ్రెస్‌లో ఉందని, ప్రాసెస్ చేస్తున్నాం అని స్పష్టం చేస్తూ.. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ సెప్టెంబర్ 23 నాడు సీఎం రేవంత్ రెడ్డి కి ఉత్తరం రాశారని తెలిపారు. ఇదే విషయాన్ని నేను అక్టోబర్ 11 తెలంగాణ భవన్ లో ప్రెస్ మీట్ నిర్వహించి నిలదీశానని అన్నారు. అనుమతులు ఇవ్వొద్దు అంటూ కేంద్ర మంత్రికి ఇప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయకపోవడం తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనని అన్నారు.అక్టోబర్ 6 నాడు ఏపీ ఇూ= టెండర్ నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ దాన్ని అడ్డుకోవాలని కోరుతూ కేంద్ర జలశక్తి మంత్రికి సీఎం గానీ, ఇరిగేషన్ శాఖ మంత్రిగానీ ఇప్పటివరకు ఎందుకు ఉత్తరం రాయలేదు? అని ప్రశ్నించారు. ఇదే విషయంలో తెలంగాణ ఇరిగేషన్ సెక్రెటరీ, ఎందుకు కేంద్ర జలశక్తి సెక్రటరీకి ఉత్తరం రాయడం లేదు? అని ప్రశ్నించారు.

## ప్రధాని మోడీ పర్యటనను గ్రాండ్ సక్సెస్ చేద్దాం

ప్రధాని మోడీ ఏపీ పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, కూటమి ప్రజాప్రతినిధులు, అధికారులతో మాట్లాడారు.ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని నేతలకు పిలుపునిచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయి. పాలసీలు, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రానికి పెద్దఎత్తున లాభం చేకూరుతోందని అన్నారు. ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు ఢిల్లీలో నిన్న గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకున్నాం. ఇది చారిత్రాత్మక నిర్ణయమని చెప్పారు. 1998లో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రాకతో ఐటీ ఎకో సిస్టం ఏర్పడి.. నాలెడ్జి ఎకనామీకి పునాది పడిందని అన్నారు. ఏపీకి గూగుల్ డేటా హబ్ రావటంలో ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ చొరవ ఉందని చెప్పారు.గూగుల్ రావడానికి ఐటీ మంత్రి లోకేష్ ప్రధాన పాత్ర పోషించారని అభినందించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ ప్రతినిధులతో సంప్రదించి రాష్ట్రానికి వచ్చేలా చేశారని అన్నారు. అతిపెద్ద ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ముందుకు వచ్చిందని వెల్లడించారు. దేశంలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి పెట్టుబడని అన్నారు. విభజనతో ఎదుర్కొన్న ఇబ్బందుల కంటే గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని కీలక వ్యాఖ్యలు చేశారు. పాలనా పరంగా అనేక తప్పులు చేశారు.. వాటిని సరి చేయడానికే చాలా సమయం పట్టిందని అన్నారు. కేంద్రం సహకారంతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను క్రమంగా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. కూటమి నేతలంతా కలిసి ఓ మోడల్ స్టేట్‌గా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ రాకతో శ్రీశైల క్షేత్రానికి ఒక మహర్దశ రాబోతోంది. తిరుమల తర్వాత జ్యోతిర్లింగం, శక్తిపీఠం ఉన్న క్షేత్రంగా శ్రీశైలం అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టనున్న శ్రీశైలం, కర్నూలు పర్యటనలను అత్యంత విజయవంతం చేయాలని సీఎం చంద్రబాబు కూటమి నేతలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఆయన మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతోందని, దానికి నిదర్శనమే ఇటీవలి గూగుల్ ఒప్పందమని ఆయన అన్నారు.ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ ప్రత్యేక చొరవతోనే గూగుల్ సంస్థ రాష్ట్రానికి ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందని చంద్రబాబు తెలిపారు. ఢిల్లీలో కుదిరిన ఈ చారిత్రాత్మక ఒప్పందం వెనుక ఐటీ మంత్రి నారా లోకేశ్ కృషి ఎంతో ఉందని ప్రశంసించారు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఏర్పాటవుతున్న ఈ ప్రాజెక్టు, దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అని ఆయన గుర్తుచేశారు.గత ప్రభుత్వ విధ్వంసకర విధానాల వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని, వాటిని సరిదిద్దడానికే చాలా సమయం పట్టిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని చెప్పారు. రాయలసీమను పారిశ్రామిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు.

## ఫేక్ గాళ్ల కుట్రలు.. లై డిటెక్టర్ టెస్టుకి రెడీ

రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న జనార్దన్ రావు విచారణలో సంచలన విషయాలు బయటపెడుతున్నాడు.తాజాగా, తాను మాజీ మంత్రి జోగి రమేశ్ తో జరిపిన వాట్సాప్ చాట్‌ను కూడా బయటపెట్టడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలోనే జనార్దన్ రావుతో వాట్సాప్ చాటింగ్ అంశంపై జోగి రమేశ్ స్పందించారు. ఈ సందర్భంగా ఇవాళ ఆయన తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ.. నిందితుడితో తాను చాటింగ్ చేసినట్లుగా నిరూపిస్తే దేనికైనా సిద్ధమేనని అన్నారు.తిరుమల వెంకన్న, బెజవాడ దుర్గమ్మపై ప్రమాణం చేసేందుకు వెనకాడబోనని తెలిపారు. చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులతో ప్రమాణం చేయాడానికి వస్తారా.. అని ప్రశ్నించారు. తన ఫోన్‌ను సీఎం చంద్రబాబు, లోకేశ్‌లకు ఇస్తానని, వారే స్వయంగా చెక్ చేసుకోవాలన్నారు.లై డిటెక్ట్ టెస్టులకు తాను సిద్ధమేనని ప్రకటించారు. పైన దేవుడు ఉన్నాడని.. ఆయన అంతా చూస్తాడని జోగి రమేశ్ కామెంట్ చేశారు. నకిలీ మద్యం కేసు ప్రధాన నిందితుడు జనార్దన్‌రావుతో తనకు సంబంధాలు ఉన్నట్లు నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత జోగి రమేష్ సీఎం చంద్రబాబు నాయుడికి సవాల్ విసిరారు. ఈ విషయంలో చిత్తశుద్ధి నిరూపించుకోవాల్సిన విషయం తనకు లేదని.. అయితే తీవ్ర ఆరోపణల నేపథ్యంలో లై డిటెక్టర్ పరీక్షలకు కూడా తాను సిద్ధమని అన్నారాయన. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. నారావారి సారాను చంద్రబాబు ఏరులై పారిస్తున్నారు. టీడీపీ నేతలు నకిలీ మద్యాన్ని కుటీర పరిశ్రమల్లా నడిపిస్తున్నారు. టీడీపీ నేత జనార్దన్‌రావుతో నేను ఎలాంటి చాటింగ్ చేయలేదు. అది నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా తాను సిద్ధమని జోగి రమేష్ అన్నారు. తిరుమల వెంకన్న, బెజవాడ దుర్గమ్మ మీద కూడా ప్రమాణం చేస్తా. చంద్రబాబు ఇంట్లో కూడా ప్రమాణానికి నేను సిద్ధం. చంద్రబాబు ఆయన కుటుంబ సభ్యులతో ప్రమాణం చేయడానికి వస్తారా?. అవసరమైతే సత్య శోధన పరీక్ష(లై డిటెక్టర్)కు నేను సిద్ధం. నా సవాల్‌ను చంద్రబాబు స్వీకరిస్తారా? అని జోగి రమేష్ నిలదీశారు.నా ఫోన్ ఇస్తా చంద్రబాబు, లోకేష్ చెక్ చేస్కోండి. ఓ గౌడ కులస్థుడి మీద దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు. నీది ఓ బతుకేనా చంద్రబాబు?నా పేరు రిమాండ్ రిపోర్టులో ఉందా?.. ఫేక్ గాళ్లు కుట్రలు చేస్తున్నారు అంటూ మండిపడ్డారాయన.

## రాత్రికి రాత్రే హడావిడి చేయాల్సిన అవసరం ఏమొచ్చింది?

గ్రూప్-1 అభ్యర్థులతో మాట ముచ్చట నిర్వహించారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. పేద విద్యార్థులతో ఈ ప్రభుత్వం తలపడుతున్నదని.. లక్షలు ఇచ్చి లాయర్లను తీసుకొచ్చి పేద విద్యార్థులపై ప్రయోగిస్తున్నదని ఆరోపించారు. కేసీఆర్ పరిపాలనలో సైతం అవకతవకలు జరిగాయని విద్యార్థులు చెప్పారని.. ఆనాడైనా, ఈనాడైనా విద్యార్థులకు న్యాయం జరగాలనే తాను కోరుతున్నానని అన్నారు. విద్యార్థులకు ఉద్యోగాలు రావాలనే తెలంగాణ తెచ్చుకున్నామని.. గ్రూప్ -1లో అక్రమాలు జరిగాయని ప్రతి ఒక్కరూ చెబుతున్నారని తెలిపారు. ఈ ఎగ్జామ్‌ను రద్దు చేసి రీ ఎగ్జామ్ పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పారదర్శకంగా రిక్రూట్‌మెంట్లు చేసి ఉంటే రాత్రికి రాత్రే అపాయింట్‌మెంట్లు ఇవ్వాల్సిన అవసరమేముందని ప్రశ్నించారు.ఉద్యోగాలు వచ్చిన వారి పేపర్లు బయట పెట్టడానికి ప్రభుత్వానికి భయం ఎందుకని నిలదీశారు. ర్యాంకర్ల పేపర్లు ఇచ్చేందుకు ప్రభుత్వం ఎందుకు వెనక్కి పోతుందని అన్నారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ను తుంగలో తొక్కి నాన్ లోకల్స్ 8 మందికి ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. రాహుల్‌గాంధీ బిహార్ ఎన్నికల్లో తిరుగుతూ తెలంగాణలో విద్యార్థులకు అన్యాయం జరుగుతున్నా పట్టించుకోవటం లేదని విమర్శించారు. ఆయన వెంటనే ఇక్కడకు రావాలని.. లేదంటే తాము బిహార్‌కు వస్తామని హెచ్చరించారు. కోర్టులో ఈ అంశంపై విచారణ ఉందని.. న్యాయమూర్తులు కూడా ఆలోచన చేయాలని కోరారు. తెలుగులో పరీక్షలు రాసిన విద్యార్థులకు జరిగిందన్నారు. గ్రూప్ -1 రాసిన వాళ్లలో పోలీసోళ్ల పిల్లలు సైతం ఉన్నారని.. అన్యాయం చేస్తున్న ప్రభుత్వాన్ని ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు. 2 లక్షల ఉద్యోగాలిస్తామని పాత 50 వేల ఉద్యోగాలే ఇచ్చారని.. ఒక్క కొత్త నోటిఫికేషన్ వేయలేదని అన్నారు. గ్రూప్-1 విషయంలో డివిజన్ బెంచ్‌లో అనుకూలంగా తీర్పు రాకపోతే సుప్రీంకోర్టుకు వెళ్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం బేషజాలకు పోకుండా గ్రూప్-1ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అక్కడే విద్యార్థులతో కలిసి కవిత చాయ్ తాగారు. పోలీసులు పలువురు జాగృతి నాయకులను అదుపులోకి తీసుకుని చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

యువతతోనే మార్పు సాధ్యం

సమాజంలో మార్పు అనేది యువత ద్వారానే సాధ్యమవుతుందని కవిత అన్నారు. తెలంగాణ జాగృతి యూత్ ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లాల నాయకులకు మంగళవారం నియామకపత్రాలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఏదైనా మార్పు కావాలని భావిస్తే అది సాధించే వరకు యువత వదిలిపెట్టదన్నారు. తెలంగాణ ఉద్యమంలో గానీ.. స్వాతంత్ర్య ఉద్యమంలో గానీ యువతదే కీలక పాత్ర అని చెప్పారు. రాష్ట్రంలో ఒక మంచి సమాజాన్ని నెలకొల్పేందుకు తాము ప్రయత్నిస్తున్నామని.. అందులో యువతది కీలక పాత్ర ఉండాలని తాను భావిస్తున్నానని వెల్లడించారు.క్షేత్ర స్థాయిలో ప్రజాసమస్యలను వినేందుకు ఈ నెల 25వ తేదీ నుంచి ఫిబ్రవరి 13 2026 వరకు 'జాగృతి జనం బాట' పేరుతో జిల్లాల్లో పర్యటించబోతున్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితతెలిపారు.జూబ్లీహిల్స్ లోని జాగృతి కార్యాలయంలో జాగృతి జనం బాట పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కవిత.. ప్రతి జిల్లాలో రెండు రోజుల పాటు ఈ యాత్ర కొనసాగుతుందని అక్కడి ప్రజలతో మమేకమై వారి సమస్యలు వింటామన్నారు. భౌగోళిక తెలంగాణ సాధించుకున్న మనం సామాజిక తెలంగాణ ఇంకా సాధించుకోలేదని మాట్లాడితే తనను బీఆర్ఎస్ నుంచి కుట్రపూరితంగా వెళ్లగొట్టారని ఆరోపించారు. నాడు చెప్పిందే నేడు తాను మళ్లీ చెబుతున్నానని సామాజిక తెలంగాణ సాధించుకోవడానికి తెలంగాణ జాగృతి కట్టుబడి పని చేస్తుంద న్నారు. సామాజిక తెలంగాణ అంటే నినాదం కాదని ఇది విధానపరమైన నిర్ణయం అని దీనికోసం జాగృతి పని చేస్తుందన్నారు.

కేసీఆర్ పేరు చెప్పి బతకాలని లేదు:

కేసీఆర్ ఫొటో లేకుండానే ఈ యాత్ర నిర్వహించబోతున్నామని కవిత క్లారిటీ ఇచ్చారు. తాను బీఆర్ఎస్ సభ్యురాలిని కూడా కాదని అందుకే నైతికంగా కేసీఆర్ ఫొటో లేకుండానే యాత్ర చేయబోతున్నామని అంత మాత్రాన కేసీఆర్?ను అవమానించినట్లు కాదన్నారు. కేసీఆర్ అనే చెట్టును దుర్మార్గుల బారి నుంచి కాపాడటానికి నేను చేయని ప్రయత్నం అంటూ లేదని ఇవాళ ఆ చెట్టు నీడ నాది కానప్పుడూ ఆ చెట్టుపేరు చెప్పి బతకాలనే ఉద్దేశం నాకు లేదన్నారు. నేను నా దారి వెతుక్కుంటున్నానన్నారు.

# కూరెళ్ళ, రాఘవపురం గ్రామాల మధ్యలో గల కల్వర్టును హై లెవెల్ బ్రిడ్జిగా నిర్మించాలి

డివైఎఫ్ఐ డిమాండ్...

**ఆత్మకూర్ ఎం అక్టోబర్ 15. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూరు ఎం మండలంలోని కూరెళ్ళ, రాఘవపురం, నర్సాపురం గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిపై గల కల్వర్టును హై లెవెల్ బ్రిడ్జిగా నిర్మించాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు కోరెళ్ళ గ్రామంలో గల కల్వర్టును డివైఎఫ్ఐ, ప్రజా సంఘాల నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కూరెళ్ళ గ్రామం నుండి రాఘవాపురం, నర్సాపురం గ్రామాలకు వెళ్లడానికి ప్రధాన రహదారిలో ఉన్న ఈ దారిలో కల్వర్టు చిన్నదిగా ఉందని, ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షాలకు రోడ్డు మొత్తం గుంతల మయంగా మారి, పైపుల నుండి వర్షపు నీరు మొత్తం వెళ్లలేక రోడ్డుపై నుండి ప్రవహిస్తుందని అన్నారు. మొగుళ్ళ చెరువు, ఎల్లమ్మ చెరువు నీరు కాలువ నీరు వెళ్లేందుకు ఉన్న ఈ కల్వర్టు మొత్తం ధ్వంసం అయి, అనేక ప్రమాదాలకు నిలయంగా




మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల నుండి విద్యార్థులు, ఎడ్ల వారి గూడెం, ఇతర పరిసర ప్రాంత రైతులు నిత్యం ఈ దారి గుండా ప్రయాణించడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇటీవల కూల్చిన వర్షానికి రెండు రోజులపాటు రాకపోకలకు ఇబ్బంది అయ్యిందని గుర్తు చేశారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్ళక చదువులకు దూరమై, రైతులు పంట పొలాలకు దూరమై, తమ జీవాలకు పశుగ్రాసం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత శాసనసభ ఎన్నికలలో ప్రస్తుత ఎమ్మెల్యే ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే హామీలు ప్రకటనలకే పరిమితం అయ్యాయి తప్ప ఆచరణలో ఎలాంటి పురోగతి లేదని అన్నారు. వెంటనే ఎమ్మెల్యే కల్వర్టును పరిశీలించి, ప్రజల ఇబ్బందుల తొలగించేందుకు హై లెవెల్ బ్రిడ్జిగా నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం, సీనియర్ నాయకులు భాషాబోయిన రాములు, బండ బీరయ్య, గడ్డం నగేష్, ఎల్లంకి స్వామి, వెంకటయ్య, బండ శివయ్య, నిమ్మల సత్తయ్య, మహేష్, మేకల పాండు, తదితరులు పాల్గొన్నారు....

# శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఎవరు....?







ప్రజల దృష్టిలో తలెత్తిన ప్రశ్న....!

ఈయన ప్రజల మనిషేనా...

సంవత్సరాలు గడుస్తున్నా డబుల్ బెడ్ రూముల పత్తా తెలుపని ఎమ్మెల్యే..

ఆయన పేదలకు చేసిందేమిటి..

ఒరిగింది ఎక్కడ...?

**రంగారెడ్డి అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** అర్హులైన లబ్ధిదారులు నిరుపేద ప్రజలు కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తులు చేసుకున్న వాటికి పరిశీలన జరిగింది. ఇల్లు లేని నిరుపేదలకు కొల్లూరు. తెల్లాపూర్. గుల్మోహర్ పార్క్ గుల్మోహర్ పార్క్. అమీన్పూర్ పరిసర ప్రాంతాలలో ఇండ్ల నిర్మాణం పూర్తయిన వాటిలో అర్హులైన లబ్ధిదారులకు దరఖాస్తు చేసుకున్న వారికి పంపిణీ చేయాల్సింది పోయి నేటి వరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకపోవడంలో చోద్యం చూపిస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం కొల్లూరు. గుల్మోహర్ పార్కులో కేవలం పదిమందికి ఇండ్లు మాత్రం మంజూరు చేశారు. మిగతా దరఖాస్తు పెట్టుకున్నావా వారికి నేటి వరకు పంపిణీ చేయలేకపోవడంతో విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలు కూడా ఎమ్మెల్యేను ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బీజేపీ పార్టీ మాత్రం నేటి వరకు ప్రజల ఇండ్ల సమస్యలపై స్పందించిన పాపన పోలేదన్న ఆరాపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి, ఈ ప్రభుత్వాలు ఎవరికోసం ఎవరిని ఎందుకు గెలిపించాలని ప్రశ్నలు తలెత్తుతున్నాయి, ఇలాంటి సందర్భాలలో ఎవరు బొజ్జలు వాళ్లే నింపుకుంటున్నారు తప్ప ప్రజల సమస్యల గురించి మాట్లాడడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గ ఎమ్మెల్యే గాంధీ నేటి వరకు ప్రజా సమస్యల గురించి పట్టించుకున్న దాఖలాలే కనిపించడం లేదు. ఆయనకు సంబంధించిన వారికి అక్కడ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చినట్లు పబ్లిక్ టాక్. ఏదైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యేను అడిగితే విరుచుకుపడ్డట్టు మాట్లాడతారని ప్రజలు ముక్కు మీద వేలేసుకుంటున్నారు. అనేక సమస్యలతో శేర్లింగంపల్లి నియోజకవర్గం ప్రజలు తల్లాడేల్లుతుంటే చూసి చూడనట్లు వివరించి తప్పించుకోవడం సమంజసం కాదని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు, ఎకరాల భూములు దోపిడీకి గురి చేస్తే ప్రజలు అడుగుతున్నారా...? అడిగే సమయం ఆసన్నమైందని లేని పక్షంలో ఆయన కొనుగోలు చేసిన భూమిలోనే ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్హులైన నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవనం గడపక తప్పని రోజులు ఆసన్నమయ్యాయని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు. ఇంతకు మించిన పని ఏమీ లేదని అందకపోతే అంతే లేకపోతే ఎమ్మెల్యే పని ఎంత అన్నట్లుగా స్పష్టంగా జరుగుతోందని నియోజకవర్గ ప్రజలు వాపోతున్నారు. నియోజకవర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కోట్లాది రూపాయలు మంజూరు చేస్తా ఉంటే వాటిని స్వాహా చేసి పేదలకు ఇండ్లు ఇవ్వడానికి ఎందుకు ముందుకు రావడం లేదని ప్రజలు వాపోతున్నారు. నిరుపేదల ఉపాధి కోసం అరికెపూడి గాంధీ నేటి వరకు ప్రభుత్వం మంజూరు చేసే ఎస్సీ బీసీ ఎస్టీ పథకాలను మంజూరు చేయించలేదని ఆరోపణలు వస్తున్న నాకెందుకులే అన్న చందంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపణలు వస్తున్నాయి

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి, ప్రభుత్వ విప్....



**ఆలేరు అక్టోబర్ 15. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం నాడు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతాంగం పండించిన ప్రతి దాన్యం గింజను కొనుగోలు చేసేందుకు ప్రజా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, తాజా మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్,సింగిల్ విండో చైర్మన్ మొగులగాని మల్లేశం, వైస్ చైర్మన్ చింత కింది చంద్రకళ మురహరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంద్రాజు వెంకటేశ్వరరాజు, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## రైతులకు అందుబాటులో పశు వైద్యశాఖ అధికారులు ఉండాలి



ప్రభుత్వ విప్ బీర్ల ఆదేశాలు...

**యాదగిరిగుట్ట అక్టోబర్ 15. (అఖండభూమి న్యూస్):** పాడి రైతులకు అందుబాటులో పశు వైద్యశాఖ అధికారులు ఉండాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సూచించారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలంలోని చల్లేరు గ్రామంలో పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత గాలి కుంటు టీకా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం రైతుల పశువుల కోసం మందులను అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల వ్యవసాయానికి వెన్నుముకగా నిలిచే పశువులను సంరక్షించడం మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధి టీకాలను రైతులందరూ తమ పశువులకు వేయించుకోవాలని కోరారు. మన ప్రాంత రైతులు వ్యవసాయంతో పాటు పాల ఉత్పత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. పశు వైద్యశాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి, అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ తోటకూర బీరయ్య, పశు వైద్యశాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు...

## మెదక్ జిల్లాలోని మొత్తం (49) మద్యం దుకాణాలకు గాను, అన్నింటికీ దరఖాస్తులు

**అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** మెదక్ జిల్లాలోని మొత్తం (49) మద్యం దుకాణాలకు గాను, అన్నింటికీ దరఖాస్తులు ఈ రోజు నాటికి 15.10.2025 వరకు వచ్చియని,ఈ రోజు వరకు మెదక్ జిల్లలో (276) వరకు దరఖాస్తులు అందాయన్నారు.దరఖాస్తులు తేది: 18.10.2025 సాయంత్రము స్వీకరించబడును. 5.00 గంటల వరకు దరఖాస్తుదారులు ముందుగానే వచ్చి దరఖాస్తులు వేయవలసిందిగా జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి, జి. శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఒక ప్రకటన తెలియచేసినారు.




## యాదగిరిగుట్ట రెంటు మీడియా యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక...



**యాదగిరిగుట్ట అక్టోబర్ 15. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ నూతన కార్యవర్గం బుధవారం నాడు ఎన్నికయింది. నూతన గౌరవ అధ్యక్షులుగా కళ్లెం సంపత్ సాక్షి, అధ్యక్షులుగా బూడిద శ్రీహరి ఆంధ్రజ్యోతి, గౌరవ సలహాదారులుగా రాఘవుల అశోక్ కుమార్ ఈనాడు, రాజీ సహదేవ్ గ్రేటర్ డిజిటల్ న్యూస్ పోస్ట్, కైరం కొండ నవీన్ కుమార్ యాదగిరి న్యూస్, రాగి చంద్రశేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యూనియన్ ముఖ్య సమన్వయకర్తగా తండ జహంగీర్ నమస్తే తెలంగాణ, కార్యనిర్వహక అధ్యక్షులుగా సిహెచ్ శేఖర్ ప్రజాపక్షం, ఆకుల గిరిబాబు ఆంధ్రప్రభ, ఉపాధ్యక్షులుగా పుట్ట హనుమంతు, సోలాపూర్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా ఇండ్ల మచ్చేందర్ ప్రజాతంత్ర, ప్రధాన కార్యదర్శిగా ఏలూరి విక్రం ఈనాడు, కోశాధికారిగా ఆరుట్ల కిషోర్ కుమార్, డంగు నరేందర్, ప్రచార కార్యదర్శిగా మొగిలిపాక కనకరాజు, సంయుక్త కార్యదర్శిగా కోళ్ల సందీప్ రెడ్డి, బి అమర్నాథ్, కార్యవర్గ సభ్యులుగా ముక్క సంజీవ, శిఖ సాయి కిషోర్, కర్రె గణేష్, మీస వెంకటేష్, ఓరుగంటి శివకుమార్, తదితరులు ఎన్నికయ్యారని ప్రకటించారు. ఈ కమిటీ పదవి కాలం రెండు సంవత్సరల పాటు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు....

## వరి పంట చిరు సంచుల రకాలను పరిశీలించిన తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా.ఏ నిర్మల




**అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు చిలిప్చెడ్ మండలము చిట్కుల్ గ్రామం మరియు అందోల్ మండలం చింతకుంట గ్రామం లో తెలంగాణ రైతువిజ్ఞాన కేంద్రం (ఏరువాక కేంద్రం) శాస్త్రవేత్త డా. %ూ%. నిర్మల వ్యవసాయ పంట పొలాలను లు పరిశీలించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త మాట్లాడుతూ ముఖ్యంగా వరి పంటలో ప్రస్తుతం చిరు సంచుల ప్రయోగ దశలో ఉన్న కునారం పరిశోధన స్థానం నుండి %ఖచీవీ% - 12368 అనే సన్న గింజ వరి రకం పరిశీలించారు ,ఈ యొక్క రకం సన్నగా ఉండును, అలాగే స్వల్ప కాలములో కోతకు వచ్చును మరియు ఈ రకం వానాకాలం మరియు యాసంగి రెండు కాలాలకు అనువైన రకం అని తెలిపారు , %ఖచీవీ% - 12510 అనే రకం కూడా మధ్యస్థ సన్న గింజ రకం , ఈ రకం కూడా రెండు కాలాలకు అనువైన రకం అని తెలిపారు.%ఖచీవీ%- 13555 అనే రకం పంట కాలం 130 రోజులు కలిగి దొడ్డు గింజ రకం కలిగి ఎకరాకు 26 నుంచి 32 క్వింటాలు దిగుబడి ఇస్తుంది. %ఖచీవీ% - 12472 అనే రకం 145 నుంచి 150 రోజులు పంట కాలము కలిగి గింజ నాణ్యత సన్నగా ఉండి ఎకరాకు 26 నుంచి 30 క్వింటాళ్ళు దిగుబడి ఇస్తుంది అని తెలిపారు. వరి పంట నాటి ప్రస్తుతం గింజ గట్టి పడే దశలో ఉంది కావున ఎరువులు సమంగా అందించాలి అని రైతులకు సూచించారు .ఈ కార్యక్రమంలో రైతులు సీతారాల మల్లేశం, %ు%. నవీన్ కుమార్, తలారి శ్రీరాములు, గాండ్ల సాయిప్రసాద్, తలారి కృష్ణ, యంగ్ ప్రొఫెషనల్ %ూ% 1 - కే. ఆకాష్, మరియు తదితరులు పాల్గొన్నారు .

# మృతుని కుటుంబానికి భరోసాగా !!

పిల్లల బంగారు భవిష్యత్తుకు అండగా ఉంటా అని హామీ



**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడిఅక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** సంస్తాన్ నారాయణపురం. సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని చిమిర్యాల గ్రామానికి చెందిన బొడిగె రవి ఇటీవల మృతి చెందారు. ఇతనికి ముగ్గురు పిల్లలు విష్ణు,అమ్ములు,శాస్విత. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల కృష్ణారెడ్డి ఈరోజు మృతుని తల్లిదండ్రులను పిల్లలను పరామర్శించి 20,000,వేల రూపాయల తక్షణ సహాయం సహాయాన్ని చేశారు.తదుపరి మృతుని పిల్లల భవిష్యత్తుకు 1,00,000 ఒక లక్ష రూపాయలు అందించి ఆసటగా నిలుస్తానని హామీని ఇచ్చారు.

## విద్యార్థి తండ్రి మరణించగా, విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన : మరియానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్.



**అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా, చండూరు మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన కురుపాటి నాగేష్, ఇటీవల గుండెపోటుతో మరణించగా, మరియానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, ప్రిన్సిపల్, కరస్పాండెంట్, స్టాఫ్ మరియు విద్యార్థులు వెంటనే వెళ్లి, విద్యార్థి కురుపాటి తేజ మరియు వారి కుటుంబాన్ని పరామర్శించి, పూలమాలవేసి నివాళులు అర్పించారు...

## విశ్రాంత రాయబారి డా. సురేష్ బాబుకు మంగోలియా ప్రతిష్టాత్మక అవార్డు " ది ఆర్డర్ ఆఫ్ పోలర్ స్టార్ "



**రంగారెడ్డి అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** సీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న నీలం రాజశేఖర్ రెడ్డి రిసెర్చ్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ టి. సురేష్ బాబుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.భారతదేశం.మంగోలియా దౌత్య సంబంధాల 70వ వార్షికోత్సవం సందర్భంగా ఢిల్లీలోని తాజ్ మహల్ హెూటల్లో జరిగిన కార్యక్రమంలో మంగోలియా అధ్యక్షుడు ఖురేల్సుఖ్ ఉఖానా మంగోలియా యొక్క ప్రతిష్టాత్మక అవార్డుతో డాక్టర్ టి. సురేష్ బాబును సత్కరించారు! భారతదేశం మంగోలియా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో భారత రాయబారిగా డాక్టర్ సురేష్ చేసిన అత్యుత్తమ కృషిని ఈ అవార్డు గుర్తిస్తుందని అవార్డు తెలుగు ప్రజలందరికీ గర్వం ఆనందం కలిగించే విషయమని సిఆర్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ కె.నారాయణ,ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి డాక్టర్ సురేష్ కు అభినందనలు తెలిపారు

## భట్టు రాజులకు డబుల్ బెడ్ రూములు ఇవ్వడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ఎందుకు...?

అర్హులైన బట్టు రాజులకు తక్షణమే ప్రభుత్వం స్పందించాలి... డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి.







**రంగారెడ్డి అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా పరిధిలోని పలు నియోజకవర్గాల బట్టు రాజులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు నోచుకోలేకపోయారని ఆందోళన చెందుతున్నారు. ఎంతోమంది బట్టు రాజులు అద్దె ఇల్లు సంవత్సరాలపాటు జీవనం గడుపుతున్న దరఖాస్తు పెట్టుకున్న వారికి ఎందుకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకపోవడంలో ఆంతర్యమేమిటో రాష్ట్ర ముఖ్యమంత్రి తెలపాలని రంగారెడ్డి జిల్లా బట్టు రాజు సంఘం ప్రధాన కార్యదర్శి కోలాహలం భక్తరాజు డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్నా స్థానిక ఎమ్మెల్యేలు ఓట్లు వేయించుకుంటున్నారు రాజ్యాలు ఏలుతున్నారు. పందికొక్కుల కడుపు కింద తవ్వుకుంటున్నారు. ఒక్కొక్క ఎమ్మెల్యే కార్పొరేటర్ కోట్లకు పడగలెత్తి ఈడీలకు దొరుకుతున్న విషయం తెలియదా...? అనే ప్రశ్నలు తలెత్తాయి. పలు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు స్పందించి బట్టు రాజులకు అన్ని రంగాలలో చేయుట కల్పించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని లేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని లే నీ పక్షంలో తెలంగాణ రాష్ట్ర బట్రాజుల సంఘం అసెంబ్లీనీ ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. బట్టు రాజులు పోరాడేది పదవుల కోసం కాదని పోరాడేది గూడు కల్పించకపోవడం కోసమే నని భావిస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని నిధులు బట్రాజు బిసి డి గ్రూపులో ఉన్నందుకు ఏ గ్రూపులో చేర్చి కిరాణా షాపులు. చిన్న పరిశ్రమలు. గ్రామీణ ప్రాంతాలలో సర్పంచ్. క్లాత్ మర్చెంట్లు. జిరాక్స్ సెంటర్లు. ప్రభుత్వ ఇతర పథకాలు వంటింట్లో కుందేలు లాగా మహిళలు ఉండకూడదాని వెనుకబడిన కులాల భట్టు రాజులకు అక్షరమే మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

## స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే....

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేష్ డిమాండ్....




**ఆలేరు అక్టోబర్ 15. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్లను కల్పిస్తూ తీసుకువచ్చిన జీవను చట్టబద్ధం చేయాల్సిన బాధ్యత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానిదేనిని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం అన్నారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యతను బిజెపి ప్రభుత్వం తీసుకొని రాష్ట్రపతి, గవర్నర్ లతో ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చకుండా కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి బీసీలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య, జూకంటి పౌల్, నల్లమాస తులసయ్య, పిక్క గణేష్, మండల నాయకులు సంగి రాజు, చౌడబోయిన యాదగిరి, తదితరులు పాల్గొన్నారు....

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్....

ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఐలయ్య....



**అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని కొల్లూరు, మందనపల్లి గ్రామాలలో పిఎసిఎస్, ఎఫ్ పి ఓ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మందనపల్లి గ్రామంలో ఏదుల గౌరమ్మ కృష్ణమూర్తి, రాజా నగరంలో సంపత్ సత్యవతి భద్రం రాజు ల ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం వారికి యాట పొట్టేలు, పట్టుబట్టలను లబ్ధిదారులకు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు అన్ని రకాలుగా అండదండగా ఉంటుందని హామీ ఇచ్చారు....

# డ్రగ్స్ రహిత మెదక్ జిల్లా గా తీర్చి దిద్దాలి

గంజాయి సాగు చేస్తే రైతు బంధు,ఇతర ప్రభుత్వ పథకాలు నిలుపు చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

డ్రగ్స్ రహిత మెదక్ జిల్లా గా తీర్చి దిద్దాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు.





**అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా %ూజూ% డి వి శ్రీనివాస్ రావు,జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ నిర్మూలించాలన్నారు. గ్రామాల్లో డ్రగ్స్ వ్యతిరేక కమిటీలు వేయాలన్నారు. గంజాయి సాగు చేస్తే రైతు బంధు,ఇతర ప్రభుత్వ పథకాలు నిలుపు చేయాలన్నారు. రైతు వేదికల వద్ద గంజాయి సాగు చేస్తే జరిగే పరిణామాలను రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పాఠశాల ,కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.గ్రామాల్లో, పట్టణాల్లో వివిధ కూడళ్ల వద్ద ,మెడికల్ షాప్ లు,పరిశ్రమల వద్ద తనిఖీలు చేయాలన్నారు.జిల్లా %ూజూ% డి వి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ డాబాలు వద్ద,వివిధ రాష్ట్రాల నుంచి పరిశ్రమలకు ఉపాధి కోసం వచ్చే వారిని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం కోసం, తమ ఇండ్ల స్థలాలను త్యాగం చేసిన ఏసి రెడ్డి నగర్ వాసులను విస్మరిస్తారా

తక్షణమే కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి....







**జనగామ అక్టోబర్ 15. (అఖండభూమి న్యూస్):** పోరాటాలు, ఉద్యమాలతో ఏర్పడిన జనగామ జిల్లా ప్రజలకు అందుబాటులో కలెక్టరేట్ ఉండేందుకు ఏసి రెడ్డి నగర్ గుడిసె వాసులు చేసిన త్యాగ ఫలితమేనని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. బుధవారం నాడు జనగామ మున్సిపల్ కార్యాలయం ముందు ఏసి రెడ్డి నగర్ కాలనీ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గుడిసె వాసులకు పునరావాసం పథకం కింద ఎల్లంల రోడ్డుకు నిర్మించిన రెండు పడకల గది ఇండ్లలో సిసి రోడ్లు, అంతర్గత మురుగు కాలువలు, విద్యుత్ సదుపాయం, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించకుండా కాలనీవాసులను మున్సిపల్ అధికారులు ఇబ్బందులకు గురిచేయడం తగదని అన్నారు. వెంటనే కాలనీలో మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి అహల్య, జిల్లా నాయకులు బూడిద గోపి, సుంచు విజయేందర్, పట్టణ నాయకులు బూడిద ప్రశాంత్, పల్లెర్ల లలిత, పందిళ్ళ కళ్యాణి, శాఖ కార్యదర్శి పాము బిక్షపతి, బూడిద శ్రీకాంత్, సొల్తి రాములు, చిదురాల ఉపేందర్, ఎండి ముస్నీర్, కుంటి మురళి, గాడి శివ, ధరావత్ గంగమ్మ, అంజమ్మ, బండి సిద్ధమ్మ, చీర రజిత, బిట్ల లక్ష్మి, ఎర్ర రజిత, నానగిరి సోమేష్, ఎల్లయ్య, షాడ సునీత, పసులాది ఎల్లమ్మ, పొట్ల ఏలేంద్ర, తదితరులు పాల్గొన్నారు....

## జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ సమావేశము





**అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టరేట్లో పని చేస్తున్న వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ అధ్యక్షతన సిపిర్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం, శిక్షణానంతరం ఉద్యోగులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, ఈ శిక్షణలో శిక్షణ పొందిన ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్న వ్యక్తులను శిక్షణ ద్వారా నేర్చుకున్న ప్రక్రియను ఉపయోగించి ప్రాణాలను కాపాడాలని, జిల్లాలో ప్రతి వ్యక్తికి సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని, జిల్లాలో ఇతర లైన్ డిపార్ట్మెంట్ ఉద్యోగులకు, పాఠశాలలో, కళాశాల లో ఉద్యోగులకు సిబ్బందికి, బస్టాండ్ లో సి ఆర్ పి పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పౌరుడు తన జీవన విధానాన్ని జీవన శైలిని మార్చుకోవాలని, తీసుకుని ఆహారంలో విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతిరోజు వ్యాయామ చేయాలని, పని ఒత్తిడిని తగ్గించుకోవాలని, ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, డాక్టర్ని సంప్రదించాలని అత్యవసర సమయంలో సిపిర్ నిర్వహిస్తూనే 108 నంబర్కు కాల్ చేసి పేషంట్ ని పంపించాలని తద్వారా పూర్తిగా ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. అనంతరం ఉద్యోగులను గ్రూపులుగా విడదీసి, వైద్య అధికారుల చేత ఉద్యోగులందరికీ చేత సిపిర్ పక్రియను ఏ విధంగా చేయాలో నేర్పించడం జరిగింది. ఉద్యోగులు ఒక్కొక్కరుగా సిపిర్ సమర్థవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్ భవ్య, సిపిర్ డిస్టిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వినోద్ బాబ్జి, డాక్టర్ శ్రీకాంత్ యాదవ్, వైద్య అధికారులు, జిల్లా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పౌరసంబంధాలు అధికారి కార్యాలయం సిద్దిపేట జిల్లా వారిచే జారీ చేయడమైనది.

## రామచంద్రపురం మండల తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన సరస్వతి



**అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఈ రోజు రామచంద్రపురం మండల తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన సరస్వతి మేడం గారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసిన పంబల్ల దుర్గాప్రసాద్ డివిఎంసి మెంబర్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం జిల్లా అధ్యక్షులు,జిల్లా నాయకులు కే. రవీందర్,బి. మల్లేశం తదితరులు పాల్గొన్నారు .

# ధాన్యం కొనుగోళ్లపై బుధవారం ఉదయం హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ సంబంధిత శాఖల అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశనం చేశారు.







**అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ, మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఇరిగేషన్ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి, మత్స్య మరియు క్రీడల శాఖ మంత్రి వాకాటి శ్రీహరి, సిఎస్ రామకృష్ణా రావు ఇతర ఉన్నతాధికారులతో కలిసి ధాన్యం కొనుగోళ్లపై బుధవారం ఉదయం హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ మరియు సంబంధిత శాఖల అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్యాడి వినియోగం తెలంగాణలో ఎక్కువగా ఉందని, భారత దేశంలో ఎక్కువ ఖరీఫ్ ప్రొక్యూర్మెంట్ ఉంటుందని అన్నారు. ఇందుకొరకు అధికారులు అప్రమత్తం గా ఉండాలని, కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు కొరకు ఏర్పాట్లు చేసుకోవాలని, ట్రాన్స్పర్ట్ సమస్యలు తలెత్తకుండా కలెక్టర్ , ఎస్పీలు జాగ్రత్తలు తీసుకోవాలని, జిల్లాలో అవసరం మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, అలాగే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాల్లో గన్నీ, ప్యాడీ క్లీనర్లు, మాయిచర్ మిషన్లు, ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్లు తదితరాలు అందుబాటులో ఉండేలా చూడాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కొనుగోలులో ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైతే పై అధికారులను గాని సంబంధిత మంత్రులను గాని సంప్రదించాలని సూచించారు. గత రెండు పంటల కొనుగోలు కేంద్రాలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, అదే తరహాలో ఇప్పుడు కూడా కొనుగోలు జరిగేలా చూడాలని కోరారు. మిల్లర్లు సమస్యలు సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఎంఎస్పీ, బోనస్ అందించడానికి సిద్ధంగా ఉందని, అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాల్లో సకాలంలో ట్యాబ్ ఎంట్రీ జరిగేలా చూడాలని ఆదేశించారు. క్వాలిటీ ప్రకారం కొనుగోలు జరగాలని, ఎఫ్సిఐ లతో పాటుగా ప్రైవేట్ గోడౌన్ లను అవసరాన్ని బట్టి వినియోగించుకోవాలని సూచించారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, దేశంలో పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని, ఇప్పటి వరకు పద్ధతి ప్రకారం, ఎలాటి సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోలు చేశామని, అదే విధంగా ఇప్పుడు కూడా సక్రమంగా ఏ రోజుకారోజు ధాన్యం కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు చేయడంలో సమస్యలు లేకుండా అవసరాన్నిబట్టి ముందుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించుకోవాలని, అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా కేంద్రాల వద్ద అన్ని అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, రైతులు కుర్చోడానికి మంచినీటి సమస్యలు రాకుండా చూడాలని, దీపావళి పండుగ తరువాత మొక్క జొన్న, సోయా పంటలను కూడా వస్తాయి కాబట్టి అధికారులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ప్రతినిధులతో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి, కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించడంతో పాటుగా తరచు తనిఖీలు నిర్వహించాలని, ఎక్కడ ట్రాన్స్పర్ట్ సమస్యలు లేకుండా చూడాలని, గన్ని బ్యాగులు అన్ని చోట్ల అందుబాటులో ఉండేలా చూడాలని, ధాన్యం సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా, అవరాన్ని బట్టి ట్రాక్టర్లను కూడా వినియోగించుకోవాలని, ఈ అనుమతి కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. హమాలీ సమస్యలు లేకుండా చూడాలని, మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి చేసుకోవడంలో ఆలస్యం జరగకుండా మిల్లర్లకు ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేయాలని, మిల్లులను తరచు తనిఖీలు చేయాలని, రైతుల బ్యాంకు ఖాతా, మొబైల్ నెంబర్, ఆధార్ నెంబర్ వివరాలు మరోసారి సరిచూసుకోవాలని, కేంద్రాల్లో స్పేస్ సమస్య లేకుండా చూడాలని, జిల్లాలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజాప్రతినిధులతో ప్రాంభించేలా చూడాలని సూచించారు. జిల్లాలో ప్యాడీ కొనుగోలులో సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయడానికి 7995050809 నంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, జిల్లా వ్యవసాయ అధికారి సోమవారం స్వరూప రాణి, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ భవ్య సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్

జాతీయ విద్యార్థి దినోత్సవము





**రంగారెడ్డి అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** మాదాపూర్ లో గల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ ఏ. పి జె. అబ్దుల్ కలాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ అవగాహన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. బసవలింగ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య ఎస్. సుధాకర్ బాబు హెచ్ సి యు మానవ వనరుల విభాగాధిపతి) మాట్లాడుతూ భారతరత్న అబ్దుల్ కలాం జన్మదినోత్సవాన్ని జాతీయ విద్యార్థి దినోత్సవంగా జరుపుకుంటున్నాము. అందుకు కారణం విద్య పట్ల ఆయనకు ఉన్న లోతైన నిబద్ధత విద్యార్థులతో ఆయనకు ఉన్న అనుబంధం. సమాజంలో విద్యార్థుల ప్రాముఖ్యతను తెలియజేసేందుకు జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని బుధవారం జరుపుకుంటున్నమని అన్నారు.భారతదేశ 11వ రాష్ట్రపతిగా, భారత అంతరిక్ష సైనిక పరిశోధనల పురోగతికి గణనీయమైన కృషి చేసిన అత్యుత్తమ విద్యా వేత్తలలో కలాంగారు ఒకరు. భారతదేశ అణు సామర్థ్యాలకు ఆయన విశేషమైన కృషి చేశారని అన్నారు.ఆయన డి ఆర్ డి ఓ అధిపతిగా, అలాగే ఇస్రోలో కూడా పనిచేశారు. ఫోక్రన్ అణు పరీక్షలలో కీలకపాత్ర పోషించారు. ఆయన శాస్త్రీయ విజయాలకు మించి విద్య అవిష్కరణ మరియు జాతీయ అభివృద్ధి కోసం కృషి చేసి యువతకు స్ఫూర్తి దాయకంగా నిలిచారు. ఆయన సరళత, దార్శనికత ప్రజల సంక్షేమం పట్ల నిబద్ధతలే ఆయనను దేశ చరిత్రలో ప్రియమైన అధ్యక్షునిగా చేశాయి. ఆయన నడవడిక మన అందరికి ఆచరణీయం. ఆయన బాలిస్టిక్ క్షిపణులను మరియు లాంఛ్ వెహికల్ టెక్నాలజీని అభివృద్ధి చేయడంతో విశేషమైన కృషి సల్పారు. అందుకనే ఆయనకు మిసైల్ మాన్ (క్షిపణి కర్త) అనే పేరు వచ్చింది. ప్రపంచ గగన వీధులలో భారత కీర్తి పతాకాన్ని యినుమడింపజేసిన గొప్ప అంతరిక్ష శాస్త్రవేత్త అని కొనియాడారు. ఆయన భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలపడానికి విజన్ 2020ని రూపొందించిన గొప్ప దార్శనికుడు. లక్ష్య సాధనలో సాంకేతికత, విద్యా మరియు స్థిరమైన అభివృద్ధి మొదలైన వాటి విలువను నొక్కి చెప్పారు. ఆయన గొప్ప మానవతావాది. వికలాంగులకు కృత్రిమ అవయవాల రూపకల్పన, అలాగే గుండె జబ్బుల వారికి అవసరమైన స్టంట్లు సామాన్య ప్రజలకు ధరలు అందుబాటులో ఉండే విధంగా స్టంట్ల తయారీలో కీలకపాత్ర పోషించారు. ఆయన అందించిన సేవలకు భారత ప్రభుత్వం భారతరత్నతో సత్కరించడం జరిగింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక విశ్వవిద్యాలయాలు ఆయనను గౌరవ డాక్టరేట్లు మరియు బిరుదులతో సత్కరించడం జరిగిందిని తెలిపారు.ఆయన జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డని కొనియాడారు.ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో విలువలతో కూడిన గుణాత్మక విద్యను అభ్యసించడం ద్వారా అది దేశ భవిష్యత్తును మార్చగలదు. విద్య తోటే సంస్కారం అలవడుతుంది. అందుకు ఏకాగ్రత, పట్టుదల, కృషి మొదలైన వాటితో పాటు విద్యా రంగంలో వస్తున్న అనేక మార్పులకు అనుగుణంగా నూతన సాంకేతికతలో ప్రావీణ్యతలను సంపాదించుకోవాలి. అలాగే మద్యపానము, ధూమపానము, మాదకద్రవ్యాల వినియోగం వంటి చెడు అలవాట్లకు దూరముగా ఉండటం, సమయాన్ని వృధా చేసే సోషల్ మీడియాకు దూరంగా ఉండటం చాలా మంచిది. అంతే కాకుండా నిత్యము వ్యాయామము, మెడిటేషన్, యోగా చేయడం, పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, ప్రపంచ విద్యార్థులకు ధీటుగా రాణించి అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవడానికై కలలు కని వాటి సాకారానికై కృషి చేసి, దేశాభివృద్ధిలో పాలు పంచుకొని మన దేశ కీర్తి ప్రతిష్టలను యినుమడింప చేయాలి. భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి. చేతి వ్రాత బాగుండాలి. నిత్యము పుస్తక పఠనము చేయాలి. విద్య తోటే జ్ఞానము, ధైర్యము కలుగుతాయి. అప్పుడే మనం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడి విజయం సాధించగలుగుతాము. అదే మనము కలానికి అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి, నరోత్తమ రెడ్డి, చంద్రశేఖర్, మంగ, రోజమ్మ విద్యార్థిని, విద్యార్థులు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొత్తపల్లి కోటేశ్వరరావు, శివరామకృష్ణ, విష్ణుప్రసాద్, జనార్ధన్, పాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఒక ఘటన మరువకముందే ఇంకో ఘటన చోటుచేసుకుంది



**బాల్కొండ నియోజకవర్గం అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం ,బింగల్ పట్టణం లో కొత్తబస్టాండ్ దగరలో బుధవారం నాడు ఆర్టీసీ బస్ ఢీకొని ఒకరి కాలు విరిగింది. వివరాల ప్రకారం ఆర్మూర్ డిపో కి చెందిన బస్ ఆర్మూర్ నుండి భీమ్గల్ కు వస్తున్న బస్, భీమ్గల్ పట్టణంలోని కొత్తబస్టాండ్ ఏరియా ప్రాంతంలోని డివైర్ నిర్లక్ష్యం వలన ప్రక్కనుండి పాత బస్టాండ్ వైపు వెల్తున్న బాబాపూర్ గ్రామంకు చెందిన ముస్లిం యువకుడి సయ్యద్ హువేద్ సన్నాఫ్ సయ్యద్ అజ్మత్ బైక్ కు డివైడర్ ప్రక్కన వెలుతుంది, బస్సు పాత బస్టాండ్ వైపు వెలుతుంది. బైకు డివైడర్ ప్రక్కన ఉండడంతో, ట్రాపిక్ ఉండడంతో బస్ ఒక్కసారి అదుపుతప్పి డివైడర్ ప్రక్క దూసుకొచ్చి, బైక్ కు ఢీకొట్టి, కాలుమీదికెల్లి బస్సు అతివేగంగా డ్రైవర్ నడుపుతున్నాడని అక్కడ ఉన్న ప్రజలు చెప్పడం జరిగింది వెల్లినట్లు అక్కడి ప్రజలు తెల్పారు. భీమ్గల్ పోలీసు వారు చేరుకుని, ట్రాపిక్ అంతరాయం కాకుండా చేసి, ఎమి జరిగిందో తెల్సుకున్నారు. ఏది ఎమై ట్రాపిక్ సమస్య కాకుండా షాపుల ముందర, ఇతర వాహనాలు ఆగకుండా సంబంధించిన అధికారులు ప్రత్యేక చర్యలను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. యాక్సిడెంట్ జరిగిన వెంటనే భీంగల్ శివ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కి తరలించారు అక్కడ చికిత్స కోసం డాక్టర్లు చూసి వెంటనే నిజాంబాద్ కి తరలించాలని సూచించారు పేద కుటుంబం బాధ తట్టుకోలేక కొందరు యువకులు ఆసరాగా నిలబడి ధైర్యం ఇచ్చి డబ్బుల విషయం చికిత్స కోసం మళ్లీ మాట్లాడదామని వెంటనే ఆ యువకుడికి నిజామాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించడం జరిగింది యువకుడు భీంగల్ కాలేజీ నుంచి ఇంటికి వెళ్లే సమయంలో ఈ ఘటన చోటు చేస్తుందని తోటి విద్యార్థులు బాధలు ఉన్నట్టు తెలిసింది పోలీస్ శాఖ ఆ యువకుడికి న్యాయం చేయాలని బాధ్యత కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు ప్రైవేటు బస్సు గల నెంబర్ %ూ16ఖూ%6617 భీమ్గల్ పట్టణానికి చెందిన మోహన్ గౌడ్ అనే వ్యక్తి చెందిన బస్సు అని పోలీస్ శాఖ తెలిపారు మాకు న్యాయం జరగాలని బాధ్యత కుటుంబ సభ్యులు పోలీసు శాఖపై ఆశలు పెట్టుకున్నారు

# బెజ్జంకి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంలో వరి ధాన్య కొనుగోలు పక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి






బెజ్జంకి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంలో వరి ధాన్య కొనుగోలు పక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్రితం సీజన్ లో 12 వేల క్వింటాల పైగా వరి ధాన్యం కొన్నామని ఏఎంసి ప్రాంతంలో వరి కోతలు మొదలయ్యాయని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. ఏఎంసి మొత్తం కలియ తిరిగారు. ప్రభుత్వం నిర్దేశించిన తేమశాతం రాగానే గన్ని ల్లో నింపాలని ఆదేశించారు. తేమశాతం చెక్ చేశారు తేమశాతం వచ్చిన కూడా గన్ని లలో నింపట్లేదని అడగ్గా ధాన్యం ఆన్ లోడింగ్ మిల్లు కేటాయించలేదని సెంటర్ సిబ్బంది తెలపగా వెంటనే అన్ని వరిధాన్య కొనుగోలు కేంద్రాలకు ఆయా దగ్గరలోని రైస్ మిల్లను కేటాయించే ప్రక్రియను త్వరగా పూర్తి చెయ్యాలని డీసీఎస్ఓ నీ ఫోన్ ద్వారా ఆదేశించారు. ఏఎంసి లోపల శుభ్రంగా ఉంచాలనీ తాగునీటి వసతి, టార్పలిన్ కవర్లు, పాడి క్లీనర్ లు, గన్ని బ్యాగులు ఇతర అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ సీజన్ లో జిల్లా మొత్తం 6లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వస్తుందని అంచనా వేస్తున్నామని రైతులు ఎవ్వరు దళారుల వద్దకు వెళ్లి నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం అమ్ముకోవాలని, బ్యాంక్ అకౌంట్, ఫోన్ నెంబర్ లింక్, ఆధార్ అప్డేట్ చేసుకుంటే పేమెంట్ లో ఎలాంటి సాంకేతిక సమస్యలు రావని రైతులకు పిలుపునిచ్చారు. అనంతరం బెజ్జంకీ మండల కేంద్రంలోని పలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బండి పల్లి మణెమ్మ ఇళ్లు పరిశీలిస్తూ బాగా కట్టుకుంటున్నారని ఎన్ని బిల్లులు వచ్చాయని కలెక్టర్ అడగ్గా 3 బిల్లులు 4 లక్షలు వచ్చాయనీ మొత్తం నిర్మాణం పూర్తి కాగానే ఫైనల్ క్యాప్చర్ చేస్తానని ఏ ఈ హౌసింగ్ కలెక్టర్ కి తెలిపారు. అలాగే బండి పల్లి రాజవ్వ ఇంటిని పరిశీలిస్తూ నిర్మాణం వేగంగా పూర్తి చెయ్యాలని పే మెంట్ గూర్చి కలెక్టర్ అడగ్గా 2 బిల్లులు 2 లక్షలు అకౌంట్ లో పడ్డాయని స్లాప్ పే- మెంట్ క్యాప్చర్ చేశానని ఏ ఈ కలెక్టర్ కి తెలిపారు. ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుంటే పేమెంట్ లో ఎలాంటి సమస్యలు లేవని తప్పకుండా అకౌంట్ లో జమ అవుతాయని లబ్ధిదారులకు సూచించారు.కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్రీకాంత్, ఎంపిడిఓ తదితరులు ఉన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం సిద్దిపేట జిల్లా వారిచే జారీ చేయనైనది.

## రాతన ఆశ్రమ పాఠశాలలో ప్రపంచ హ్యాండ్ వాష్ దినోత్సవం

పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

ఎంపీడీవో విశ్వ మోహన్




**తుగ్గలి అక్టోబర్15 (అఖండ భూమి న్యూస్:-)** పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో విశ్వమోహన్ అన్నారు. బుధవారం రాతన గ్రామ సమీపంలోనే బాలికల గిరిజన ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో ప్రపంచ హ్యాండ్ వాష్ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వమోహన్ వ్యాధుల వ్యాప్తిని నివారించడానికి, మరియు ప్రజల ప్రాణాలను రక్షించడానికి సబ్బుతో చేతులు కడుక్కోవడం యొక్క ప్రాముఖ్యత గురించి బాలికలకు అవగాహన కల్పించారు. విద్యార్థినిలు భోజనం చేసే సమయంలో తప్పనిసరిగా సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవాలని తెలిపారు. దీంతో ముందు జాగ్రత్తగా వ్యాధులు నివారించ బడతాయన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలలో అనవసరమైన మరణాలను తగ్గించవచ్చు అన్నారు. 2008లో మొదటిసారిగా ప్రపంచ హ్యాండ్ వాష్ రోజును జరుపుకున్నామన్నారు. అనంతరం ఎం. ఎల్. హెచ్. పి. శివ పార్వతి, ఎం .పి .హెచ్ .ఎ. శ్రీదేవి లు విద్యార్థినీలు చేతులు ను ఎలా పరిశుభ్రంగా చేసుకోవాలి అనే విషయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివ, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఎంపీడీవో రాజ్ కుమార్




**త్రిపురాంతకం అక్టోపరు 15 అఖండ భూమి:** ప్రపంచ పరిశుభ్రత దినోత్సవం,(వరల్డ్ వాషింగ్ డే) సందర్భంగా ఎంపీడీవో రాజ్ కుమార్ మాట్లాడుతూ మనిషి తన జీవితకాలంలో పరిశుభ్రత అనేది చాలా ప్రాముఖ్యమైనది. ఆరోగ్యానికి మించిన ఆస్తి ఉండదు ప్రధానంగా ఆరోగ్య రహస్యం మనము ఏదైనా ఆహారం తినేటప్పుడు చేతులను వస్తువులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. రోడ్లమీద పట్టణాల్లో దుమ్ము ధూళితో నిండిన తినుబండారాలు కొనవద్దు. అరటి జామ బత్తాయి యాపిల్ ద్రాక్ష వంటి పళ్ళను నీళ్లతో శుభ్రంగా కడుక్కొని తినాలి శరీరం మీద వచ్చే వ్యాధులు కంటికి కనిపిస్తాయి కనుక తేలిగ్గా గుర్తించి చికిత్స చేయించుకుంటాము. కానీ పరిశుభ్రంగా లేని ఆహారం తిన్నట్లయితే అది శరీరంలోని అంతర్గత అవయవాలను పాడు చేస్తుంది తద్వారా తీవ్రమైన అనారోగ్య సమస్యలు వస్తాయని పరిశుభ్రత పాటించండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి అన్నారు.. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు తన సిబ్బందితో శుభ్రంగా చేతులు కడుక్కున్నారు. ప్రజలందరూ పరిశుభ్రత పాటించాలని పిలుపునిచ్చారు.

## ఆ గ్రామాలను ఆర్ అండ్ ఆర్ భూ నష్ట పరిహారం ఇవ్వాలి

కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన సర్పంచ్, గ్రామస్తులు.



**కూనవరం,అఖండ భూమి న్యూస్:** అల్లూరి జిల్లా,కూనవరం మండలం పెద్ద ఆర్కూర్ సర్పంచ్ నాగమణి ఆధ్వర్యంలో ముంపు గ్రామాల ప్రజలు బుధవారం చింతూరు ఐటిడిఏ ఆఫీసులో కలెక్టర్ ని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రేపాక, భగవాన్ పురం బండారుగూడెం గ్రామాలు పోలవరం బ్యాక్ వాటర్ వలన 41.5 కాంటూర్ లెవల్ కే భూములు నీట మునిగిపోతున్నాయన్నారు, కావున పెద్ద ఆర్కూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఈ మూడు గ్రామాలు పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ముంపు గ్రామాలలో కలపాలని ఆమె కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించరని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, స్థానిక పిసా ఉపాధ్యక్షులు మడకం రత్తయ్య,కార్యదర్శి మడకం బోజ్జి,మూడు గ్రామాల ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు పిల్లలను చంపి తండ్రి ఆత్మహత్య.

మడికి(చిలకలపాడు)లో దారుణం



**ఆలమూరు, అక్టోబర్ 15(అఖండ భూమి న్యూస్):** ముక్కుపచ్చలారని ఇద్దరు చిన్నారులను చంపి తండ్రి ఆత్మహత్య చేసుకున్న సంఘటన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి శివారు చిలకపాడులో చోటుచేసుకుంది. వివారాల్లోకి వెళ్తే సెలూన్ షాప్ నిర్వహించే పావులూరి కామరాజు (చంటి)(36) భార్య నాగదేవి సుమారు ఐదేళ్ల క్రితం ఆత్మహత్య చేసుకుంది. అప్పటి నుంచి కేసు కోర్టులో నడుస్తుంది.ఇటీవలనే కేసు రాజీ కూడా జరిగింది.ఈ నేపథ్యంలో ఏమైంది ఏమో తెలియదు కానీ బుధవారం రాత్రి తన ఇద్దరు కొడుకులైన అయిదవ తరగతి చదువుతున్న అభిరామ్(11) ఒకటవ తరగతి చదువుతున్న త్రినాథ్ గౌతమ్( 8 )లకు పురుగులు మందు పట్టించిన అనంతరం ఫ్యాన్ కి ఉరివేసుకుని చంటి ఆత్మ చేసుకున్నాడు. అయితే ఆత్మహత్యకు గల కారణాలు కూడా వీడియో చేసినట్లు తెలుస్తుంది. దీనిపై రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై జి నరేష్ లు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.ద

## అనంతగిరి ఆశ్రమ బాలికల -2లో అక స్మికంగా తనిఖీ

మండల స్పెషల్ ఆఫసర్ ఆర్ స్వామి నాయుడు...





**అల్లూరి జిల్లా అనంతగిరి అక్టోబర్ 15( అఖండ భూమి)** మండల కేంద్రం లో గల గాల్స్-2 ఆశ్రమ పాఠశాలలో మండల స్పెషల్ ఆఫసర్ స్వామి నాయుడు అకస్మికంగా ఆశ్రమ పాఠశాల లో హాస్టల్ స్టోర్ రూమ్ లో ఉన్న కూరగాయలు, తనిఖీ నిర్వహించడం జరిగింది. అలాగే కూరగాయల స్టాక్ రూమ్ ని పరి సుభ్రంగా ఉంచాలని డిప్యూటీ వార్డెన్ను సూచించారు,హాస్టల్ ఆవరణంలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని పాఠశాల వార్డెన్ ను తెలిపారు, అనంతరం విద్య, భోజనం, పుస్తకాలు, నాట్ బుక్స్ లు, బ్యాగ్ లు, విద్యార్థుల కు ఇచ్చారా లేదా అని తెలుసు కున్నారు,మేనో ప్రకారం భోజనం విద్యార్థుల కు సంక్రామంగా నాణ్యమైన ఆహారం అందించాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమం లో మండల రెవిన్యూ శాఖ అధికారి సుబ్రహ్మణ్యం, ఎంఈఓ 2 బి. బి. నాగేశ్వరావు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## చింతపల్లిని నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలి



జై భీమ్,అల్లూరి జిల్లా ప్రెసిడెంట్,వి.పరమేశ్వరరావు

**చింతపల్లి,అఖండ భూమి న్యూస్:** చింతపల్లిని నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వనికి అల్లూరి జిల్లా,జై భీమ్ ప్రెసిడెంట్ వి.పరమేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...చింతపల్లి శాసనసభ నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పూర్వ నియోజకవర్గాలలో ఒకటి. ఈ నియోజకవర్గం విశాఖపట్నం జిల్లా,అరకు లోక్‌సభ నియోజకవర్గంలోని శాసనసభ నియోజకవర్గాల్లో ఒకటి.ఈ నియోజకవర్గం 2002లో ఏర్పాటైన డీలిమిటేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా సిఫార్సుల ఆధారంగా దేశవ్యాప్తంగా లోక్‌సభ,శాసనసభ నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా 2008లో చింతపల్లి ని రద్దు చేయబడిది. ఈ నియోజకవర్గం పరిధిలో చింతపల్లి, జీకే వీధి కొయ్యూరు,గోలుగొండ మండలాలు ఉండేవి. చింతపల్లి,జీకే వీధి కొయ్యూరు మండలాలను కలిపి పాడేరు నియోజకవర్గంలో కలపగా, గోలుగొండను నర్సీపట్నం నియోజకవర్గంగా విలీనం చేశారు.పునర్విభజన తర్వాత 2009 శాసనసభ ఎన్నికల నుంచి ఐదు మండలాలకు పాడేరు నియోజకవర్గం ప్రాతినిధ్యంఠ వహిస్తుంది. బ్రిటిష్ పరిపాల కాలం నుండి చింతపల్లి రెవెన్యూ తాలూకా ఉండేదని స్వాతంత్రానంతరం అల్లూరి సీతారామరాజు పోరాట కేంద్రాలైన గొలుగొండను 1952లో,గూడెం ను 1955లో నియోజకవర్గ చేశారు.1962లో రెండు నియోజకవర్గంలో కలిపి చింతపల్లి నియోజకవర్గం గా చేశారు.నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా 2009లో చింతపల్లి నియోజకవర్గం లో పాడేరు నియోజకవర్గం లో కలిపారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా కూడా చింతపల్లి శాసనసభ నియోజకవర్గ కేంద్రంగా ప్రకటిస్తే చారిత్రాత్మకమైన ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్న ప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోవాలని కోరారు. జి మాడుగుల ఇప్పటికే అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు కి దగ్గరగానే ఉండడం, ఏపీలో కొత్త ప్రతిపాదిక జిల్లాలో అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో వచ్చే అరకు,పాడేరు జి మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గాలుగా ఏర్పాటుకు ఎంతవరకు సమంజసమనేది కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన అల్లూరి సీతారామరాజు నడియాడిన ప్రతిష్టాత్మక ప్రాంతమైన చింతపల్లి ని శాసనసభ నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించడం ద్వారా అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు శాసన నియోజకవర్గం లో ఉన్న మండలాల్లో వెనుకబడిన చింతపల్లి,జీకే వీధి,కొయ్యూరు మండలాలకు సమదూరంలో అందుబాటులో ఉండటమే కాకుండా ఈ ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవించి వారి చిరకాల కోరికను తీర్చగలిగే అదృష్టం ఈ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. డీలిమిటేషన్‌లో భాగంగా రద్దయిన చింతపల్లి శాసనసభ నియోజకవర్గాన్ని తిరిగి పునరుద్ధరిం చాలన్నారు. పాతతాలుకా,పాత నియోజకవర్గ కేంద్రమైన చింతపల్లిలో ప్రజల అవసారాలకు అనుగుణంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ స్థలాలు ఉన్నాయన్నారు.కావున చింతపల్లి శాసనసభ నియోజకవర్గ కేంద్రంగా ఉంటే అధికార వికేంద్రీకరణ, అభివృద్ధి సంతుల్యత సాధ్యపడుతుందన్నారు. పార్టీలకు అతీతంగా చింతపల్లి శాసనసభ నియోజకవర్గం సాధించు కోవడం కోసం మన అందరి బాధ్యతని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

## కొమ్మిక రహదారిని నిర్మించండి మహాప్రభో!



యూరియాతో వెళ్తున్న లారీ గుంతల్లో చిక్కుకున్న వైనం

నరకయాతన చూస్తున్న వాహనదారులు

కొయ్యూరు అల్లూరి జిల్లా





**అక్టోబర్ 15(అఖండ భూమి న్యూస్)** గుంతలు లేని రహదారులు నిర్మించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని ప్రకటించడం తప్ప ఆచరణలో ఎక్కడ కానరావడం లేదని వాహనదారులు గగ్గోలు పెడుతున్నారు. ఉయ్యూరు మండలంలో అనేక మారుమూల గ్రామాలకు వెళ్లే రహదారుల పరిస్థితి అత్యంత దయనీయంగా గుంతల మయంగా మారి దర్శనమిస్తున్నాయి. ఈ కోవాకు చెందిందే మండలంలో కొమ్మిక వెళ్లే రహదారి అనేక ఏళ్ళుగా పెద్దపెద్ద గుంతలు ఏర్పడి దర్శనమిస్తుంది. ఈ రహదారిపై కంటారం బాలవరం బకులూరు ఆడాకుల ఆర్ కొత్తూరు పంచాయతీలు ప్రజలు, ప్రయాణించే వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొని సాహసోపేతంగా ప్రయాణాలు సాగించవలసిన దయనీయ పరిస్థితులు ఆ ప్రాంత ప్రజలకు ఎదురవుతుంది. వీటి నిర్మాణ విషయమై అధికారులకు ప్రజాప్రతినిధులకు ఈ రహదారి సమస్యను పరిష్కరించాలని పలుమార్లు విన్నవించినప్పటికీ ఎటువంటి ప్రయోజనం చేకూరడం లేదని ఆ ప్రాంతీయులు విమర్శలు గుప్పిస్తున్నారు. కంటారం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నప్పటికీ మెరుగైన వైద్యం నిమిత్తం పట్టణ ప్రాంతాలకు వెళ్లాలంటే రోగులు నడకయాతన చూడవలసిన దుస్థితి నెలకొంటుంది. బుధవారం కొమ్మిక రైతు భరోసా కేంద్రానికి తరలిస్తున్న యూరియా లారీ ఇటీవల కురుస్తున్న వర్షాలకు బారీ స్థాయిలో గుంతలు ఏర్పడడంతో లారీ బురదలో కూరుకుపోయింది. దీంతో స్థానికుల సహకారంతో లారీని బయటకు తీసేందుకు నానా అగచాట్లు పడ్డారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ఇంజనీరింగ్ అధికారులు సత్వరమే స్పందించి కొమ్మిక రహదారి ని కనీసం మరమతులైన చేపట్టాలని కోరుతున్నారు. లేకుంటే తమకు నిత్యం రహదారి కష్టాలే మిగులుతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## దేవరాపల్లిలో ఇంటి పన్నులు గోల్ మాల్

సమగ్రమైన దర్యాప్తు జరపాలి

అసలు దోషులను నిర్ధారించి ఖైదీ చేయాలి



**దేవరాపల్లి,అఖండ భూమి న్యూస్:** జిల్లా, దేవరాపల్లి, పంచాయతీలో ఇంటి పన్నులు వసూళ్లులో జరిగిన అవి నీతి పై సమగ్రమైన దర్యాప్తు జరిపించి అసలు దోషులను ఖైది చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న డిమాండ్ చేసారు. బుధవారం అయిన వీలేకర్ల సమాశంలో మాట్లాడారు. మునగపాక నుంచి దేవరాపల్లికి బదిలీ పై వచ్చిన బిల్ కలెక్టర్ మరో మారు వక్రబుద్ధికి పాల్పుడ్డారని తెలిపారు, దేవరాపల్లి గ్రామ ప్రజల కష్టాన్ని అధికార పార్టీ నాయకులు అండ దండలతో ఇంటి పన్నులు రూపంలో వసూళ్ళు చేసుకుని ప్రభుత్వానికి చెల్లించ కుండా స్వాహా చేశారని తెలిపారు, ఇందులో ఇతర సిబ్బంది హస్తం ఉన్నట్లుగా స్పష్టంగా అర్ధమౌతుందని తెలిపారు. ఈ విషయమై స్థానిక పంచాయతీ కార్యదర్శి అనంత ఉమాదేవి, ఎంపీడీవో ఎంవి సువర్ణరాజు వేర్వేరుగా జిల్లా పంచాయతీ అధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన అదికార పార్టి అండ దండలు ఉండడంతో ఈ బాగోతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని తెలిపారు రికార్డులను,బీరువా తాళాలను సైతం నేటి వరకు అప్పగించ లేదన్నారు. వాటిని స్వాధీనం చేసుకు నేందుకు స్థానిక పంచాయతీ ఈవో అనంత ఉమాదేవి చేసిన పలు ప్రయత్నాలు ఫలించ లేదన్నారు, గతఏడాది ఇంటి పన్ను సొమ్ము రూ.6 లక్షలే జమ చేసారని అన్నారు దేవరాపల్లి పంచాయతీలో గత ఆర్థిక సంవత్సరం రూ.13 లక్షల మేర ఇంటి పన్ను వసూలు కావాల్సి ఉండగా గతే డాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది మే 25 వ తేదీ వరకు రూ.6 లక్షలు మేర మాత్రమే బ్యాంక్ లో జమ అయ్యిందని తెలిపారు, మిగిలిన సొమ్ములో ఎంత మేర వసూలు అయ్యిందో సమగ్రమైన దర్యాప్తు జరిపితే తప్పపూర్తి స్థాయిలో స్పష్టత రాదన్నారు, పంచాయతీలో ఇప్పటికే ఇరిగేషన్ భూములకు గ్రామ కంఠాలకు ఇంటి నిర్మాణ అనుమతులు పేరిట పెద్ద ఎత్తున కొందరు అన ధికారికంగా వసూళ్లకు పాల్పుడు తున్నారని తెలిపారు గతంలో కూడా బాత్ రూములు కుంభ కోణంలో పంచాయతీ ఇ.ఓ సస్పెండ్ అయ్యారని గర్తు చేసారు,ఇలా ఎంతో మంది అది కారపార్టి నాయకులు చేతుల్లో బలై పోతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో తాజాగా వెలుగు లోకి వచ్చిన అవినీతి ఆరోపణలతో పంచాయతీలో సర్వత్రా చర్చ నీయాంశంగా మారిందని దీన్ని అన్ని కోణాల్లో సమ గ్రంగా దర్యాప్తు చేపడితే నిధులు దుర్వి నియోగంతో సహా 2024- 2025 ఆర్థిక సంఘం నిదులు కూడా అవినీతి బట్ట బైలు అవుతుందని తెలిపారు ఈ అవినీతి వెనుక ఎవరెవరి హస్తాలు ఉన్నాయో ఉన్నతాధికారులు విచారించి నిగ్గ తేల్చాలని అసలు దోషులను ఖైదీ చేయాలని వెంకన్న డిమాండ్ చేసారు.

## చిలకగెడ్డలో ప్రపంచ విద్యార్థుల దినోత్సవం






**అనంతగిరి,అఖండ భూమి న్యూస్:** అనంతగిరి మండలం చిలకల గడ్డ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఘనంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిల్లో నోకుల్ దాస్ పాఠశాల ఉపాధ్యాయులు నరాజి మల్లేశ్వరరావు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరము అక్టోబర్ 15 న జరుపుకుంటారని ఇది భారతానికి 11వ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పీజే.అబ్దుల్ కలాం జన్మదినం అన్నారు, ఈ రోజు విద్యార్థులకిచ్చే గౌరవము,విద్యారంగ అభివృద్ధి,యువతకు ప్రేరణ ఇచ్చే దినంగా పరిగణింప బడుతుందన్నారు, డాక్టర్ కలాం భారత మిస్సైలు మాన్‌గా పిలవబడేవారు, విద్యార్థులతో బాగా అనుబంధమై,విద్యామూర్తిగా ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. ఆయన జీవిత లక్ష్యం యువతకు విజ్ఞానంతో పాటు దేశాభిమానం, సృజనాత్మకతను ప్రేరేపించడం అని అన్నారు, ఈ దినోత్సవం విద్యార్థులలో ఆవిష్కరణ శక్తి,నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే లక్ష్యం.అయితే, ప్రపంచ స్థాయిలో ఐక్య రాజ్య సమితి ఈ రోజును అధికారికంగా "వరల్డ్ స్టూడెంట్స్ డే "గా గుర్తించడం లేదన్నారు, భారతదేశంలో మాత్రమే ఇది ప్రత్యేకంగా జరుపుకుంటారన్నారు, డాక్టర్ కలాం జీవిత ప్రేరణలను గుర్తుచేస్తూ, విద్యార్థుల హక్కులు, సమాన అవకాశాలపై దృష్టి పెడుతుందని,విద్యాసంస్థలు ఈరోజున వివిధ పోటీలను, ప్రసంగాలును నిర్వహించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కిల్లో నోకుల్ దాస్,పాఠశాల సహొపద్యా యులు జమితి లక్ష్మణమ్మ, శ్రీదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



ఘన నివాళి అర్పించిన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు



**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 15:** మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు జగ్గంపేటలో ఘనంగానిర్వహించారు.స్థానిక శివాలయం వీధిలోని ప్రభుత్వ మోడల్ ప్రైమరీ ప్రాథమిక పాఠశాలలో జరిగిన అబ్దుల్ కలాం జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) హాజరై అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి పిల్లలకు చాక్లెట్లు పంపిణీ చేసి మాట్లాడారు. పేపర్‌బాయ్ నుంచి దేశానికి రాష్ట్రపతికి ఎదిగిన ఆయన జీవితం అందరికి ఆదర్శమన్నారు. ఆయన జన్మదినాన్ని యుఎన్‌వో అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. ఆయన దేశ రక్షణ శాఖకు శాస్త్రవేత్తగా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు కే ఝాన్సీ లక్ష్మి, టీచర్స్ వై విజయలక్ష్మి, కే అనిత, ఆర్ సి హెచ్ వెంకటేశ్వర్లు, కే సతీష్ బాబు, కే ఎస్ హరి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీకి ప్రత్యేక హెూదా, రాష్ట్ర విభజన హామీల అమలు అంశంపై కర్నూలు సభలో ప్రధాని మోదీ ప్రసంగించాలి... వామపక్షాల డిమాండ్

దేవనకొండలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మోడీ గో బ్యాక్ అంటూ ర్యాలీ.. అనంతరం నిరసన...



**దేవనకొండ అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా,విభజన హామీలు అమలు చేయని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించని ప్రధాని మోడీ పర్యటనను వ్యతిరేకిస్తున్నామని సిపిఎం జిల్లా నాయకులు బి.వీరశేఖర్, సీపీఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు లు పేర్కొన్నారు. బుధవారం దేవనకొండలో సీపీఐ,సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో మోడీ గో బ్యాక్ కార్యక్రమంలో భాగంగా గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్లో సీపీఎం నాయకులు అశోక్ అధ్యక్షతన నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ కర్నూలు జిల్లాకు రావడం వలన ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. విద్యార్థులకు, కార్మికులకు, రైతులకు ఇబ్బందులకు గురి చేస్తూ బహిరంగ సభలకు బస్సులు ఆటోలలో ప్రజలను తరలించడం, ప్రజాధనాన్ని వృధా చేస్తూ ఇలాంటి సభలు నిర్వహించుకుంటూ కాలయాపన చేస్తున్నారు. కర్నూలు జిల్లాకు వచ్చే మోడీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసి కర్నూల్ లోకి అడుగుపెట్టాలని వారన్నారు. రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, వెనకబడిన ఉత్తరాంధ్ర రాయలసీమ జిల్లాలకు నికర జలాలు కేటాయించి కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ పరం కాకుండా ఆపకుండా తీరని అన్యాయం చేసిన ప్రధాని నరేంద్ర మోడీ గో బ్యాక్.. కర్నూల్లో పర్యటించే నైతిక హక్కు నీకు లేదని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు యూసుఫ్, సూరి,బజారి, కెపి రాముడు, సుధాకర్, కండప్ప, పాండురంగడు,హరిచంద్ర, మహేంద్ర, సుభాన్, నాగేంద్రబాబు,రంగన్న, మహేష్ రామంజి, రఫీ, శ్రీనివాసులు, విజయ్, రాము, కోదండ, భాస్కర్, సుబ్బయ్య, బలరాం, తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణలు దేశప్రజలకు తెలిసేలా చేయడమే ప్రధాని పర్యటన లక్ష్యం : ప్రత్తిపాటి

మోదీ రాకతో రాయలసీమకు ప్రయోజనం...

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రత్యేక కార్యక్రమం..సీమ ప్రాంత పారిశ్రామిక ప్రగతికి దోహదం చేస్తుంది..



**చిలకలూరిపేట అక్టోబర్ 15 ( అఖండ భూమి న్యూస్):** జీఎస్టీ శ్లాబుల తగ్గింపు చరిత్రాత్మక నిర్ణయమని, ఇంత మంచి సంస్కరణ యొక్క ఫలితాలు ప్రజలు అందరూ పొందాలన్న సదాశయంతోనే ప్రధాని మోదీ పర్యటనను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.కర్నూలులో జరిగే ప్రధాని నరేంద్రమోదీ పర్యటన ఏర్పాట్లలో భాగంగా ప్రత్తిపాటి బుధవారం స్థానికంగా ఏర్పాటుచేస్తున్న బహిరంగ సభను కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు. సభా నిర్వహణ.. భద్రతా ఏర్పాట్లు.. ప్రజలకు కల్పించాల్సిన వసతులు.. పార్కింగ్ నిర్వహణపై ప్రత్తిపాటి, నేతలు అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు. ప్రధాని మోదీ సభ రాయలసీమ ప్రాంతంలో కొత్త ప్రాజెక్టుల ఏర్పాటుకు బీజం వేస్తుంది. సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ కార్యక్రమం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాహితం కోసం చేపట్టిందని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా జీఎస్టీ సంస్కరణలపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకే కూటమిప్రభుత్వం స్వయంగా ప్రధానమంత్రి పర్యటనను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని, ముఖ్యంగా పేద, మధ్యతరగతి వర్గాలు ప్రభుత్వాలు అందిస్తున్న ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. దేశంలోని 141 కోట్ల మంది ప్రజలకు జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలు తెలిసేలా చేయడమే ప్రధాని మోదీ పర్యటన ప్రధాన లక్ష్యమని ప్రత్తిపాటి చెప్పారు. రాయలసీమలో జరిగే ప్రధాని సభ నూతన చరిత్రకు నాంది పలుకుతుందని, సీమ ప్రజలకు మేలుచేసేలా ఈ ప్రాంత పారిశ్రామిక ప్రగతికి దోహదపడుతుందన్నారు. మోదీ ప్రారంభించే వేలకోట్ల ప్రాజెక్టులు.. చేసే శంఖుస్థాపనలు రాష్ట్ర ప్రగతి అధ్యాయంలో కొత్త ఆవిష్కరణలకు కేంద్రాలుగా నిలుస్తాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

## గోబ్యాక్ మోడీ జై భీమ్ రావు భారత్ పార్టీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ దర్శి వెంకటేశ్వర్లు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వని మోడీ గో బ్యాక్



**పుల్లల చెరువు అఖండ భూమి అక్టోబర్ 15 న్యూస్** రేపు దోర్నాల చెక్ పోస్ట్ వద్దకు రానున్న ప్రధాని మోడీ ని వ్యతిరేకిస్తూ గో బ్యాక్ మోడీ అంటూ జై భీమ్ రావు భారత్ పార్టీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంఛార్జ్ దర్శి వెంకటేశ్వర్లు మోడీ గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసింది ఏమిటి కర్నూలు జిల్లా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు ఇవ్వని ప్రధాని పర్యటన ఎవరిని ఉద్దేశించడానికి జీఎస్టీ పేరుతో 55 లక్షల కోట్ల రూపాయల బారాలు వేసి సంబరాల జరుపుకోవాడం దేనికోసం కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టని ప్రధాని పర్యటన ఎవరిని మోసం చేయడానికి విశాఖ ఉక్కు 32 వీడి భాగాలను ప్రైవేటీకరణ చేసిన మోడీ సర్కార్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వని ప్రధాని పర్యటన ఎందుకు వెనకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్రాజెక్ట్ ఇవ్వని ప్రధాని మోడీ గారు గో బ్యాక్ మోడీ

## రాజ్యసభ సభ్యులు సానా సతీష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 15:** రాజ్యసభ సభ్యులు సానా సతీష్ ను కాకినాడ ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, ఆయన వెంట ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భూపాలపట్నం ప్రసాద్, కిర్లంపూడి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు తూముకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కిమ్స్ ఎండి డాక్టర్ భాస్కర్ రావుని కలసి కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని

పునర్జన్మ కల్పించిన మా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కు జీవితాంతం రుణపడి ఉంటా...



**చిలకలూరిపేట అక్టోబర్ 15 ( అఖండ భూమి న్యూస్):** మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సిఫార్సుతో తనకు మెరుగైన వైద్య చికిత్స అందించిన హైదరాబాద్ లోని కిమ్స్ హాస్పిటల్ ఎండి డాక్టర్ భాస్కర్ రావు ని కలసి మెమెంటో పూల మొక్కను అందించి కృతజ్ఞత బివందనలం తెలిపినట్లు చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పేర్కొన్నారు. బుధవారం నాడు మీడియా సమావేశంలో మాట్లాడుతు తనకు తీవ్రమైన గ్యాస్టిక్ సమస్యతో ఆరోగ్యం క్షీణించి ఆందోళన కరమైన సమయంలో హైదరాబాద కిమ్స్ హాస్పిటల్ ఎండి. డాక్టర్ భాస్కర్ రావు పర్యవేక్షణలో గ్యాస్టిక్ స్పెషలిస్టు డాక్టర్ అజిత్ , స్పెషాలిటీ సర్జన్ అర్ ఎ శాస్త్రి .ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు సిఫార్సు తో ప్రత్యేక శ్రద్ధ తో శస్త్ర చికిత్స చేసి తన ప్రాణాలు కాపాడారనీ వారికి మన మాజీ మంత్రి స్థానిక శాసన సభ్యులు పత్తిపాటి పుల్లారావు తరుపున నేను స్వయంగా కిమ్స్ హాస్పిటల్ కు వెళ్లి వారికి మెమెంటోలు బహుకరించి కృతజ్ఞతలు తెలియజేసి, మా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సిఫార్సుతో వచ్చిన ప్రతి వక్కరికి ఇదే విధముగా ప్రత్యేక చొరవ తీసుకొని వైద్య సేవలు అందించాలని కిమ్స్ హాస్పిటల్ ఎండి డాక్టర్ భాస్కర్ రావు ను కోరినట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని వెల్లడించారు,అంతే కాకుండా మా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తో చర్చించి చిలకలూరిపేటలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తామని, ఆ వైద్య శిబిరానికి కిమ్స్ హాస్పిటల్ ఎండి డాక్టర్ భాస్కర్ రావుని రావాలని ఆహ్వానించగా వారు తప్పకుండా వస్తానని మాట ఇచ్చారని తెలిపారు,మా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సిఫార్సుతో కిమ్స్ హాస్పిటల్ మేనేజ్మెంట్ అనుక్షణం నా పై ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్లే నేను నేడు ఈ విధముగా మీ ముందు ఉన్నాని, మళ్లీ నాకు పునర్జన్మ కల్పించిన మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు పత్తిపాటి పుల్లారావు కు జీవితాంతం రుణపడి ఉంటానని ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞత అభినందనలు తెలియజేస్తున్నట్లు మీడియా సమావేశంలో వారు తెలిపారు

## బురదజల్లడం ఈవీఎం ఎమ్మెల్యేకి అలవాటే

-ఎన్నికల్లోనూ ఇలాంటి ఆరోపణలు చేయడం తెల్సిందే

-మీ ప్రభుత్వం ఉంది మరి నిరూపించాలి కదా

-ఇప్పుడు పేపర్ మిల్లు వ్యవహారంలోనూ అదే ధోరణి

-సూటుకేసులు తీసుకున్నట్లు ఆధారాలు చూపించగలరా

-గతం కంటే ఒక్క రూపాయి అదనంగా ఎందుకు అగ్రిమెంట్ చేయలేదు

-మా హయాంలో ఒప్పందం జరక్కుండా అడ్డుకున్నారు కదా

-కార్మికులను ఎవరు మోసం చేశారో తెలుస్తూనే ఉంది

-నేను ఆస్తులు కూడబెట్టలేదు .. అమ్ముకున్నాను

-నాపై ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేయడం శోచనీయం

-నగరంలో బ్లేడ్ బ్యాచ్ ఆగడాలు మితిమీరిపోతున్నాయి

-రాజమండ్రిని కళావిహీనంగా తయారుచేసారు

-మీడియా సమావేశంలో మాజీ ఎంపీ భరత్ వ్యాఖ్యలు





**రాజమహేంద్రవరం, అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఆధారాల్లేని ఆరోపణలతో బురదజల్లడం ఈవీఎం ఎమ్మెల్యేకి అలవాటేనని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. ఎన్నికల ముందు కూడా 25శాతం కమీషన్ తీసుకున్నట్లు, ముడుపులు తీసుకున్నట్లు బురదజల్లుతూ కరపత్రాలు వేశారని ఆయన గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చాక ఎందుకు నిరూపించడం లేదని ఆయన ప్రశించారు బుధవారం భరత్ మీడియాతో మాట్లాడుతూ ఇప్పుడు పేపర్ మిల్లు వ్యవహారంలో కూడా తనకేదో సూటుకేసులు అందించారని అనడం శోచనీయమన్నారు. దమ్ముంటే అధరాలు బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేసారు. ఐదేళ్ల క్రితం ఆయన రూ 9వేలు వేతనం పెంచి అగ్రిమెంట్ చేసారని, మరి ఈవీఎం ఎమ్మెల్యే ఎన్నో ప్రగల్భాలు పలికి రూ 5800 అగ్రిమెంట్ చేసారని భరత్ వ్యాఖ్యానించారు. ఒక్క రూపాయి అయినా ఎక్కువ అగ్రిమెంట్ చేయాలి కదా అని ఆయన నిలదీసారు. ఎవరు మగాడని ఆయన అన్నారు. తొమ్మిదివేలకు అదనంగా ఒక్కరూపాయి అయినా ఒప్పందం చేస్తే శభాష్ అంటారు కదా, మరి 5800చేసి ఏవేవో కబుర్లు చెప్తే ఎలా అని భరత్ నిలదీశారు. అలాగే గతంలో మా హయాంలో మేనేజ్ మెంట్ ని ఒప్పించి రూ 6500చేస్తామంటే ఎందుకు అడ్డుకున్నారని భరత్ అడిగారు. ఆరునెలల్లో ఈ ప్రభుత్వం పోతుంది నేను వస్తే రూ10వేలు, 10,500, 12వేలు చేస్తామని నోటికొచ్చినట్లు చెప్పిన ఈవీఎం ఎమ్మెల్యే ఇప్పుడు రూ 5800 పెంచడమేంటి అని ఆయన ప్రశ్నించారు. అప్పట్లో కార్మికులు వెనక్కి తగ్గి ఇంకా ఎక్కువ వేతనం వస్తుందని భావించారని ఆయన గుర్తుచేసారు. ఇక ఆదిరెడ్డి అప్పారావు కూడా ఏదేదో మాట్లాడి, 50శాతం డిస్కౌంట్ అన్నారని, మరి ఇపుడు చేసిన అగ్రిమెంట్ ద్వారా మేనేజ్మెంట్ కి కోట్ల రూపాయలు మిగిల్చి సూటుకేసులు పట్టుకెళ్లినట్టు కాదా అని ఆయన వ్యాఖ్యానించారు. మోసం చేశానని తనపై అభాండాలు వేస్తున్నారని, నిజానికి రూ 6500అగ్రిమెంట్ చేస్తానంటే, అడ్డుకుని, అంతకంటే తక్కువకు అగ్రిమెంట్ చేయడం మోసం కాదా అని భరత్ నిలదీసారు. నేను ఆస్తులు ఏమీ కొనలేదని, ఉన్నవి అమ్ముకున్నాని భరత్ అన్నారు. కార్మికులను పర్మినెంట్ చేయడానికి నాకు, ప్రభుత్వానికి, రాజకీయాలకు సంబంధం ఏమిటని భరత్ ప్రశ్నించారు. అది మేనేజ్మెంట్ పని అన్నారు. మరి మేనేజ్మెంట్ సూటుకేసులు వచ్చి నాకు ఇచ్చారా అన్నారు. అలాగే పరంపర మిల్లు యాజమాన్యం చేస్తే నాకు సంబంధం ఏమిటన్నారు. పరంపర వన్, పరంపర 2, కొర్ , నాన్ కోరు, టెంపరరీ పోస్టుల పర్మినెంట్ వంటివన్నీ కల్పి 324పోస్టులు 2014నుంచి 2024దాకా జరిగాయని, 2023దాకా ప్రవీణ్ చౌదరి టీఎన్టీయూసీ లీడర్ గానే తెలుగుదేశంలో ఉన్నాడని అయన గుర్తుచేసారు.2023వరకు 324పోస్టుల్లో 270పోస్టులు ప్రవీణ్ చౌదరి టీడీపీలో ఉండగానే జరిగాయి కదా, అప్పుడు ఎందుకు మాట్లాడలేదని అని భరత్ నిలదీశారు. అప్పుడు వాషింగ్ మెషిన్ లో కడిగి ఉన్నాడా అన్నారు. ప్రవీణ్ చౌదరి కి కొమ్ముకాయాల్సిన అవసరం నాకులేదన్నారు. టీఎన్టీయూసీ నుంచి 300,400మంది కార్మికులు వచ్చి కలిస్తే , కార్మికుల బలం వైసిపికి చేరుతుందని పార్టీలోకి తీసుకున్నానని ఆయన స్పష్టంచేసారు. అంతేకాని నేను సూటు కేసులు తీసుకున్నానని, నేను డబ్బులు తీసుకున్నానని మాట్లాడ్డం శోచనీయం. ఇలా మాట్లాడేముందు ఆధారాలు చూపించాలని భరత్ సవాల్ చేసారు. ఆచితూచి మాట్లాడ్డం నేర్చుకోవాలని అన్నారు. రాజమండ్రిలో బ్లేడ్ బ్యాచ్ ఆగడాలు మితిమీరిపోతున్నాయని భరత్ ఆరోపించారు. సుబ్రహ్మణ్య మైదానంలో నిద్రపోతున్న వృద్ధునిపై దాడిచేసి బ్లేడ్లతో చెక్కేసారని ఆయన అన్నారు. ఇంతదారుణంగా రాజమండ్రిలో వ్యవస్థ పాడుచేసారని ఆయన మండిపడ్డారు. తన హయాంలో రాజమండ్రి ఎలా తయారుచేసాను, ఇప్పుడు ఎలా తయారవుతోంది అని ఆయన ప్రశ్నించారు. ఒక పక్క చెత్త శుభ్రం చేయరని, ఎక్కడ బడితే చెత్త కనిపిస్తోందని, వీధి దీపాలు వెలగవని, కళావిహీనంగా తయారుచేశారని భరత్ విమర్శించారు.

## భారతరత్న, మాజీ రాష్ట్రపతి ఏ.పీ.జే. అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించిన : టీడీపీ శ్రేణులు



**చిలకలూరిపేట అక్టోబర్ 15 ( అఖండ భూమి న్యూస్):** భారత మాజీ రాష్ట్రపతి, మిస్సయిల్ మాన్, డాక్టర్ ఏపీ జే అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించడం జరిగింది.మాజీ మంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు,స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ, పట్టణ మైనార్టీ నాయకుల అధ్యక్షతన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన వారికి స్వీట్లు పంచి పెట్టడం జరిగింది. అనంతరం రైతు బజారు ఎదుట ఉన్న కలాం విగ్రహం వద్దకు ర్యాలీగా వెళ్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అడ్డ రోడ్డు సెంటరు వద్ద ఉన్న కలాం విగ్రహానికి కూడా పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ భారత దేశం గర్వించదగ్గ వ్యక్తులలో కలాం ది ప్రముఖ స్థానమని, అటువంటి వ్యక్తులు అరుదుగా జన్మిస్తారని, అంతటి మహోన్నత వ్యక్తిని రాష్ట్రపతిగా నాడు ఎంపిక చేసిన వ్యవహారంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో క్రియాశీల పాత్ర పోషించారని నేతలు గుర్తు చేసుకున్నారు. పోఖరాన్ అణు పరీక్షలో వారు పోషించిన పాత్ర మరువలేనిదని, విద్య పట్ల, విద్యా విధానం పట్ల, విద్యార్థుల పట్ల వారు ఎంతో ఆసక్తి చూపేవారని, చనిపోయే చివరి క్షణం వరకూ తనకు తెలిసిన విషయాలను భవిష్యత్ తరాలకు అందించాలని వారు ఎంతో శ్రమకోర్చి దేశం అంతటా పర్యటించేవారని, ఎక్కడో రామేశ్వరం లో చిన్న కుటుంబం లో జన్మించి యావత్ ప్రపంచం మొత్తాన్ని ప్రభావితం చేసిన మహోన్నత వ్యక్తి అబ్దుల్ కలాం అని, వారి ఆశయాలకు ప్రతి భారతీయుడు పునరంకితం కావాలని ఈ సందర్భంగా నేతలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్, నియోజకవర్గ అధికార ప్రతినిధి మురుకొండ మల్లిబాబు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్ష,కార్యదర్సులు బ్యాంక్ బాజీ , షేక్ రియాజ్ , మాజీ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అల్లాబక్షు, షేక్ జానీ భాషా, రఫీ, ముస్తాఫా, ముల్లా కరీముల్లా, అజహరుద్దీన్, జరీనా సుల్తానా, కూనల ప్రమీల, ఫాతిమా, నసీమా బేగం మరియు మైనార్టీ ముఖ్య నాయకులు మరియు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గూగుల్ భారీ ఏఐ హబ్.. డేటా సెంటర్ .... రాష్ట్రాన్ని ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చనున్నాయి. : ప్రత్తిపాటి

గూగుల్ కమ్స్ టు ఏపీ.. దిస్ క్రెడిట్ గోస్ టూ విజనరీ లీడర్ సీబీఎన్. యంగ్ %డ% డైనమిక్ లీడర్ నారా లోకేశ్ ..

కూటమి ప్రభుత్వం వచ్చిన 16 నెలల్లో విశాఖకు రూ.6.50 లక్షల కోట్ల పెట్టుబడులు ...

వైసీపీ ప్రభుత్వంలో సాగర నగరం నిత్యంఅసాంఘికత.అవినీతి.అలజడితో వణికిపోయింది.

చంద్రబాబు పాలనలో పెట్టుబడుల గమ్యస్థానంగా మారి, విశ్వనగరంగా మారబోతోంది



**చిలకలూరిపేట అక్టోబర్ 15 ( అఖండ భూమి న్యూస్ ):** గూగుల్ కమ్స్ టు ఏపీ... దిస్ క్రెడిట్ గోస్ టూ విజనరీ లీడర్ సీబీఎన్. యంగ్ %డ% డైనమిక్ లీడర్ నారా లోకేశ్. ముఖ్యమంత్రి చంద్రబాబు విశ్వసనీయత, పట్టుదల ఫలితం ఎలా ఉంటుందో మరోసారి నిరూపితమైంది. ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ విప్లవానికి నాంది పలికిన మైక్రోసాఫ్ట్ ను నాడు రాష్ట్రానికి తీసుకురావడంలో బాబు చేసిన కృషి అందరికీ తెలిసిందే. దానికి కొనసాగింపుగా .. తన అభివృద్ధి ఆలోచనల ప్రవాహంలో భాగంగా ప్రపంచ ప్రతిష్టాత్మక సంస్థ గూగుల్ నవ్యాంధ్రలో కాలుమోపనుంది. ఏపీ ప్రభుత్వం తాజాగా గూగుల్ తో చేసుకున్న ఒప్పందం దేశ సాంకేతిక రంగంలో నూతన విప్లవానికి నాంది పలకనుంది. గూగుల్ సంస్థ విశాఖపట్నంలో ఏర్పాటు చేయబోయే ఏఐ హబ్, డేటా సెంటర్ లు రాష్ట్ర ప్రగతి ప్రస్థానానికి కేంద్ర బిందువులు కానున్నాయి. జాతీయ, అంతర్జాతీయ సంస్థల ఆకర్షణలో కీలకంగా నిలవనున్నాయి. వివిధ ప్రతిష్టాత్మక సంస్థల రాకకు మార్గం సుగమం కావడం.. రాష్ట్ర యువత భవితకు గొప్ప వరమనే చెప్పాలి. గూగుల్ సంస్థ సాగరతీరాన ఏర్పాటు చేయబోయే 1 మేగావాట్ ఏఐ హబ్ ప్రపంచంలో ఇదివరకు ఎక్కడా లేనిది.. దేశంలో మొదటిది. దీనిలో భాగంగా విశాఖలో రాబోయే ఐదేళ్లలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి (సుమారు 1.32 లక్షల కోట్లు) పెట్టనున్నట్టు గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ ప్రకటించడం గమనార్హం. గూగుల్ ఒప్పందం పాలకుల ప్రధాన ధ్యేయమైన విజన్ -2047 లక్ష్యసాధనకు ఎంతగానో దోహదపడనుంది. విశాఖ పేరు విశ్వవ్యాప్తంగా మారుమోగుతోంది. చంద్రబాబు చరిష్మాతో సాగర నగరానికి భారీస్థాయిలో పెట్టుబడులు తరలివస్తున్నాయి. పారిశ్రామిక అంశాల ప్రస్తావన వచ్చిన ప్రతిసారీ విశాఖ నగరం పేరు అంతర్జాతీయంగా పదేపదే వినిపిస్తోంది. తాజా గూగుల్ ఒప్పందంతో ఆ నగరం విశ్వనగరంగా ఖ్యాతి పొందనుంది. దిగ్గజ ఐటీ కంపెనీలు నగరం నుంచి కార్యకలాపాలు సాగించడానికి ఇప్పటికే క్యూ కడుతున్నాయి. ఈ నేపథ్యంలో గూగుల్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేయబోయే ఏఐ హబ్, డేటా స్టోరేజ్ సెంటర్ లు ప్రపంచ సాంకేతిక రంగానికే ప్రగతి కేంద్రాలుగా నిలవనున్నాయి. గూగుల్ రైడెన్ రూ.1,33,200 కోట్ల పెట్టుడికి సిద్ధమైంది. ఆర్సెలార్ మిత్తల్ సంస్థ, విశాఖలో 1.35 లక్షల కోట్లతో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుతో పాటు క్యాప్టివ్ పోర్టులను అభివృద్ధి చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎన్టీపీసీ రూ.1.80 లక్షల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటు చేయనుంది. వాటితో పాటు.. టీసీఎస్ ,1370 కోట్ల పెట్టుబడితో 12,000 మందికి ఉపాధి కల్పించడానికి సిద్ధమైంది. ఇంకా అదానీ, సిఫి, కాగ్నిజెంట్, యాక్సెంచర్, ఏ.ఎన్.ఎస్.ఆర్. సత్య డెవలపర్స్, ఫీనమ్ పీపుల్, ఉర్సా వంటి దిగ్గజ కంపెనీల విశాఖలో అడుగిడటానికి సిద్ధమయ్యాయి. వైకాపా ప్రభుత్వంలో భూ కబ్జాలు.. సెటిల్ మెంట్లు.. చోరీలు.దందాల..అసాంఘిక కార్యకలాపాలతో నిత్యం వార్తల్లో నిలిచిన విశాఖనగరం, కూటమి ప్రభుత్వంలో జాతీయ, అంతర్జాతీయ సంస్థల రాకకు సంబంధించిన వార్తలు.. కార్యక్రమాలతో నిత్యం ప్రపంచస్థాయిలో కొనియాడబడుతూ..పరిశ్రమల ఆకర్షణ కేంద్రంగా నిలుస్తోంది. మొత్తంగా విశాఖ..దాని చుట్టుపక్కలే వివిధ పరిశ్రమలు, ప్రధాన సంస్థల అంగీకారంతో ఇప్పటికే రూ.6.50 లక్షల కోట్ల పెట్టుబడులు, రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం నిజంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్.. కూటమిప్రభుత్వ ఘనతే." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు పుట్టినరోజు వేడుకలలో తన అభిమానాన్ని చాటుకున్న నిడదవోలు పట్టణ బిజెపి టౌన్ సెక్రటరీ లక్కోజు సాయి సూర్య

గౌరవ శాసనమండలి సభ్యులు లిశ్రీ సోము వీర్రాజు గారి పుట్టినరోజు వేడుకలు..

రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లాబీ





**అఖండ భూమి:** స్థానిక క్వారీ మార్కెట్ బిజెపి తూర్పుగోదావరి జిల్లా కార్యాలయంలో గౌరవ శాసనమండలి సభ్యులు శ్రీ సోము వీర్రాజు పుట్టినరోజు వేడుకలు 15 /10/2025, బిజెపి కార్యాలయంలో ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమంలో రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ నల్లూరి కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు, అర్చకులు, పురోహితులు ఆశీర్వచనం చేశారు అదేవిధంగా నిడదవోలు పట్టణ భారతీయ జనతా పార్టీ టౌన్ సెక్రెటరీ, లక్కోజ్ సాయి సూర్య తమ అభిమాన నాయకుడు ఎమ్మెల్సీ సోము వీర్రాజు,పుట్టినరోజును పురస్కరించుకొని క్వారీ మార్కెట్ పార్టీ జిల్లా కార్యాలయంలో, పూలమాలలతో ను దుస్సాలువతో సత్కరించి వారి అభిమానాన్ని చాటుకున్నారు, సోము వీర్రాజును ఇప్పటి నాయకులు రోల్ మోడల్ గా తీసుకోవాలని జన్మదిన వేడుకలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో, బిజెపి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి బొమ్మల దత్తు, బిజెపి రేలంగి శ్రీదేవి, ఆడబల రామకృష్ణ, యనమల రంగ బాబు, నర్సపల్లి హారిక, పరిమి రాధాకృష్ణ, ఏపీ ఆర్ చౌదరి, మోది సత్తిబాబు, వీరాంజనేయులు అభిమానులు, బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు,

## హెచ్ఐవీ,సుఖ వ్యాధులుపై అవగాహన సదస్సు



**యర్రగొండపాలెం అఖండ భూమి :**యర్రగొండపాలెంలోని రెయిన్బో పాఠశాలలో హ్యాండ్స్ ఆప్ కంపాషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సమగ్ర ఐఈసీ ప్రచార రథం 2025 లో భాగంగా హెచ్ఐవీ, సుఖ వ్యాధులు, మత్తుపదార్థాల నియంత్రణపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. హాండ్స్ ఆఫ్ కంపాషన్ ప్రతినిధి పూర్ణకంటి తిరుమలయ్య మాట్లాడుతూ హెచ్ఐవీ, సుఖ వ్యాధుల పట్ల అవగాహన లేక అనేకమంది వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల ఆరోగ్యం క్షీణించడమే కాకుండా బంగారు భవిష్యత్తును కోల్పోతారని అన్నారు. హెచ్ఐవీ అనేది అంటువ్యాధి కాదని, అంటించుకునే వ్యాధి అని తెలిపారు.హెచ్ఐవి సుఖ వ్యాధుల గురించి ఇంకా వివరాలు కావాలంటే టోల్ ఫ్రీ నెంబర్ 1097 కు కాల్ చేసి తెలుసుకోవచ్చని ఆయన అన్నారు హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు భారత ప్రభుత్వం 2017 రక్షణ హక్కుల చట్టాన్ని తీసుకొచ్చింది, ఎవరైనా హెచ్ఐవి బాధితులకు విద్య వైద్యం మరి ఇతర హక్కులకు భంగం కలిగించినట్లయితే 10 సంవత్సరాల వరకు జైల్ శిక్ష ఉంటుందని ఆయన అన్నారు, హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు ఈ కార్యక్రమంలో సిబ్బంది పూర్ణ కంటి తిరుమలయ్య,పిఈఎస్ నిరీక్షణ,మాభూని, జయ బొప్పూరి అబ్రహాము వెంకటేశ్వర్లు,రెయిన్బో ఉన్నత పాఠశాల సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి
గురువారం 16-10-2025

# ప్రధాని మోదీ శ్రీశైలం రాక షురూ!

### ఢిల్లీ టూ శ్రీశైలం వయా కర్నూలు!!

### 16న మొదటిసారి మల్లన్న చెంతకు.. నరేంద్రుడు

**శ్రీశైలం అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ద్వాదశ జ్యోతిర్లింగాలొ అష్టాదశ శక్తిపీఠమైనటువంటి శ్రీశైల మహా క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీశైల మహాకైన దివ్య క్షేత్రాన్ని భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ 16వ తేదీన మొదటిసారి సందర్శించసున్నారు. మోదీఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటన కార్యాక్రమాల్లో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొననున్నారు. ఈక్రమంలో నంద్యాల, కర్నూలు ఉభయ జిల్లాల మంత్రులు ఎన్ఎండీపరూక్, బీసీ జనార్ధన్ రెడ్డిటీజీ భరతు జిల్లా ఇన్చార్జి మంత్రి పయ్యావుల కేశవ్ లు ప్రధాని మోదీ పర్యటనపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఏర్పాట్ల కల్పనలో ఉన్నత యంత్రాంగానికి దిశానిర్దేశం చేస్తున్నారు. ఈక్రమంలో ఉభయ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, రాష్ట్ర ఉన్నతాధికారులు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా మోదీ జీ,పర్యటన ఏర్పాట్లను నిరంతరాయంగా పర్యవేక్షిస్తున్నారు. మోధీరాక నేపథ్యంలో ముందస్తు షెడ్యూల్ ప్రకారం ఏర్పాట్లలో ఎలాంటి సమస్యలు రాకుండా పకడ్బందీ ప్రణాళి కను అమలు చేసే విషయంలో తలమునకలై ఉన్నారు. 16వ తేదీన ఉదయం 7.50గంటలకు ఢిల్లీ ఎయిర్పోర్టు నుంచి విమానం(ఐఏఎఫ్ ఎంబ్రేయర్)లో బయలుదేరి 10. 30గంటలకు కర్నూలు ఎయిర్పోర్ట్ కు చేరు కుంటారు. 10,25గంటలకు కర్నూలు ఏయిరోపోర్టు నుంచి హెలీక్యాప్టర్ (ఎంబ-)లో బయలుదేరి 11.05గంటలకు సున్నిపెంట హెలీప్యాడ్కు చేరుకుటారు. 11.10గంటలకు సున్నిపెంట హెలీప్యాడ్ నుంచి రోడ్డు మార్గాన శ్రీశైలం చేరుకుంటారు. 11.45 గంటలకు భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకుని విశేష పూజలు నిర్వహించుకుంటారు. అనంతరం క్షేత్రపరిధిలో శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు అనంతరం. మధ్యాహ్నం 12.20 గంటలకు తిరిగి రోడ్డు మార్గాన సున్నిపెంట హెలీప్యాడ్ చేరుకుని, 13.40 హెలీక్యాప్టర్లో




కర్నూలు బయ దేరి 14.20కి కర్నూలు హెలీప్యాడ్ చేరుకుంటారు. అక్కడి నుంచి 14.2 గంటలకు రోడ్డు మార్గాన కర్నూలు నగరంలోని రాగమయూరి గ్రీన్హా లక్కు చేరుకుంటారు. తదువరి పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం 16.30గంటలకు కర్నూలు హెలీప్యాడ్ నుంచి బయలుదేరి 16. 405 కర్నూలు ఎయిర్పోర్టరు చేరు. కుంటారు. తిరిగి 16.45 గంటలకు విమానంలో ఢిల్లీ బయలుదేరి వెళతారు. భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ శ్రీశైలం రాక షురూ అయింది. రాయలసీమ ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఈనెల 16న మోదీ పర్యటన ఖరారయింది. అష్టాదశశక్తిపీఠం.. శ్రీశైల దేవస్థానంకార్యక్రమం ముగుస్తుంది.

అంచనా

# స్నేహ బంధానికి నిదర్శనం ..

### మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**వెల్దుర్తి, అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్ ):** సుఖంలోనే కాదు, కష్టంలోనూ తోడుంటామని స్నేహితులు నిరూపించారు. వెల్దుర్తి పట్టణానికి చెందిన అలీ బాషా ఇటీవల కాలేయ వ్యాధితో మృతిచెందగా, అతని కుటుంబాన్ని ఆదుకోవడంలో స్నేహితులు హృదయపూర్వకంగా ముందుకు వచ్చారు. 2003%-%2004 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన స్నేహితులు తమ మిత్రుడి కుమార్తె భవిష్యత్తు కోసం రూ. 50 వేల రూపాయలను సమీకరించి, ఆ మొత్తాన్ని ఫిక్స్డ్ డిపాజిట్ రూపంలో కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు "అలీ బాషా కుటుంబానికి భవిష్యత్‌లోనూ అండగా ఉంటాం" అని భరోసా ఇచ్చారు. గ్రామస్థులు స్నేహితుల ఈ స్ఫూర్తిదాయక చర్యను అభినందిస్తూ, "స్నేహం అంటే ఇదే, మనసులోని అనుబంధానికి నిలువెత్తు నిదర్శనం" అని ప్రశంసించారు. మిత్రత్వం అంటే కేవలం జ్ఞాపకాలకే కాదు ఎ అవసర సమయంలో అండగా నిలబడటమే నిజమైన స్నేహం అని వెల్దుర్తి యువకులు చూపించారు. ఈ కార్యక్రమంలో రాజు, మద్దయ్య, బాలు, సుధాకర్, సందీప్, చిన్న, సంజీవ్, దస్తూ, ప్రసాద్, జాకీర్, నాగిరెడ్డి, శ్రవణ్, హరికృష్ణ, కంభగిరి, రాఘవేంద్ర, శేఖర్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ సభకు సర్వం సిద్ధం...

### బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు




**కర్నూలు, అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి సభను ఘనంగా, జయప్రదంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెదేపా సీనియర్ నాయకుడు బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుహాసినమ్మ, ఏపీయం అనురాధ, ఏపీఓ లక్ష్మన్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సభ నిర్వహణ, వేదిక ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ప్రజల రాకపోకల సౌకర్యాలపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ "ప్రధాని మోదీ గారి సభ కర్నూలు చరిత్రలో ఓ మైలురాయిగా నిలవనుంది. ప్రభుత్వ పథకాల ఫలాలు ప్రజలకు చేరువ చేసే ఈ సభను ప్రతి కార్యకర్త విజయవంతం చేయాలి. పార్టీ శ్రేణులు, ప్రజలు అందరూ పాల్గొని ఈ సభను జయప్రదం చేయాలని" పిలుపునిచ్చారు. తెదేపా ప్రముఖులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సహకారంతో ఏర్పాట్లు వేగంగా పూర్తి అవుతున్నాయని ఆయన తెలిపారు. అధికార వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం సభ ప్రాంగణంలో రవాణా, పార్కింగ్, తాగునీరు, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు సమగ్రంగా అమలు అవుతున్నాయి. స్థానిక యువత, స్వచ్ఛంద సేవకులు కూడా ఏర్పాట్లలో పాలుపంచుకుంటున్నారు. ప్రధాని సభ విజయవంతం కావాలని ప్రముఖులు, నాయకులు ప్రార్థన చేశారు. "కర్నూలు ప్రజలు ఈ సభలో ఏకమై పాల్గొని, రాష్ట్రాభివృద్ధి పట్ల తమ అంకితభావాన్ని చూపించాలి" అని సుబ్బరాయుడు ఆకాంక్షించారు.

# మోడీ సభ విజయవంతం చేయాలి

### మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్



**వెల్దుర్తి, అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్ ):** ప్రధాని నరేంద్ర మోడీ రేపు జిల్లాలో నిర్వహించనున్న సభను ఘనవంతంగా విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ పి.యల్.ఈ. జ్ఞానేశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. స్థానిక స్వగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జ్ఞానేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ %-% "ప్రధాని మోడీ రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఆయన సభ ద్వారా జిల్లాకు కొత్త ఊపుని తీసుకువస్తారు. అందుకే ప్రతి కార్యకర్త, నాయకుడు ప్రజలతో కలిసి ఈ సభను విజయవంతం చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డే మల్లికార్జున, కిట్టు, వీరభద్రుడు, ఐ. జయ, హరి, గిడ్డయ్య, రత్నపల్లె ఆనంద్, సిద్ధంగట్టు వెంకటేశ్వర్లు, సుదేపల్లె రవి, రాజేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జిల్లాలో రాజకీయ ఉత్సాహం నెలకొనగా, కార్యకర్తలు సభ ఏర్పాట్లలో చురుకుగా పాల్గొంటున్నారు.

# రాష్ట్ర అభివృద్ధి హామీలను అమలు చేయాలి ఎ సిపిఐ

### ప్రధానమంత్రి మోడీ పర్యటనకు వ్యతిరేకంగా రాష్ట్రరోకా

### రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్




**వెల్దుర్తి అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హూదా ఇవ్వకపోవడం, విభజన హామీలను అమలు చేయకపోవడం, అలాగే వెనుకబడిన రాయలసీమ జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించకపోవడం పట్ల సిపిఐ పార్టీ తీవ్రంగా నిరసన వ్యక్తం చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కర్నూలు జిల్లా పర్యటనను వ్యతిరేకిస్తూ, సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రరోకా కార్యక్రమం నిర్వహించబడింది. ప్రజలకే ఇబ్బందులు సభలతో "కర్నూలు జిల్లాలో ప్రధాని మోడీ పర్యటన ప్రజలకు ఎటువంటి ప్రయోజనం ఇవ్వలేదు. విద్యార్థులు, కార్మికులు, రైతులు ఇబ్బందులు పడుతుండగా ప్రజాధనాన్ని వృధా చేస్తూ సభలు నిర్వహించడం ప్రజాస్వామ్యానికి అవమానం," అన్నారు. అదే సమయంలో ఆయన హెచ్చరించారు ఎ "ఎన్నికల వాగ్దానాలు అమలు చేయకుండానే మోడీ కర్నూల్ నేలమీద అడుగుపెట్టడం నైతికంగా తప్పు. రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి అభివృద్ధి నిధులు విడుదల చేయాలి," అని డిమాండ్ చేశారు.

ప్రత్యేక హూదా %-% రాయలసీమ హక్కు గ "రాయలసీమ, ఉత్తరాంధ్ర వెనుకబాటుతనాన్ని తొలగించాలంటే కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలి. కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్ ఆపకూడదు. రాయలసీమకు నికర జలాలు కేటాయించాలి, రాష్ట్రానికి ప్రత్యేక హూదా మంజూరు చేయాలి," అని సిపిఐ నాయకులు పేర్కొన్నారు.

మోడీ గో బ్యాక్ నినాదాలతో రణరంగం

ప్రధాని మోడీ పర్యటనకు వ్యతిరేకంగా సిపిఐ కార్యకర్తలు "మోడీ గో బ్యాక్ %-% రాష్ట్రానికి న్యాయం చేయాలి" అంటూ నినాదాలు చేశారు. కర్నూలు వీధులు నినాదాలతో

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు

సిపిఐ రైతు సంఘం అధ్యక్షుడు డి. రాజు, పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు శివ, మండల నాయకులు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, రాముడు, చిన్న వ్యాపార సంఘం అధ్యక్షుడు అనీలు, ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్యాము, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# విజయదుర్గమ్మ ఆలయానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ



### పూజ్యం నాగేశ్వరరావు శర్మ ఆధ్వర్యంలో విశేష పూజలు

**శంఖవరం అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం శంఖవరంలోని కృష్ణాలయం వీధిలో విజయదుర్గ అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ బుధవారం శంకుస్థాపన చేశారు. స్థానిక కృష్ణాలయం వీధిలో కారుకొండ శ్రీను, గంగాభవాని దంపతులు వారి గృహంలో నెలకొల్పిన విజయ దుర్గ అమ్మవారి పీఠంలో సుమారు 20 ఏళ్లుగా విశేష పూజలు అందుకుంటున్నారు. ఎంతో మహిమ గల విజయదుర్గ అమ్మవారి ఆలయానికి స్థలం కోసం స్థానికులు, భక్తులు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కు, టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ కు విన్నవించారు.



దీనితో స్పందించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, అమ్మవారి ఆలయ నిర్మాణానికి సుమారు 6 సెంట్లు భూమిని సేకరించాలని పర్వత సురేష్ కు ఆదేశించడంతో భక్తుల కోరిక మేరకు కృష్ణాలయం వీధిలోనే స్థల సేకరణ చేశారు. ఆలయ నిర్మాణ కర్త కారుకొండ శ్రీను ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణానికి శర వేగంగా పనులు ప్రారంభించేందుకు సిద్ధం కావడంతో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆలయ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. శంఖుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సత్యప్రభకు మహిళలు పూల వర్షం కురిపించి ఘనస్వాగతం పలికి, ఆలయానికి స్థలం చేకూర్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ శంఖుస్థాపన పురస్కరించుకుని ఉదయం నుండి బ్రహ్మశ్రీ పూజ్యం నాగేశ్వరరావు శర్మ ఆధ్వర్యంలో కారుకొండ శ్రీను, గంగాభవాని దంపతులచే విఘ్నేశ్వర పూజ,



హెూమాలు, పలు పూజలు, శంఖుస్థాపన, పూర్ణాహుతి వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉదయం 11.07 గంటలకు ఆలయ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేతుల మీదగా శిల శంఖ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు కారుకొండ శ్రీను సాలువాలు వేసి సన్మానించారు. అనంతరం విజయదశమి పురస్కరించుకుని కారుకొండ శ్రీను ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో బద్ది రామారావు, వెన్నా శివ, ఈగల దేవుళ్ళు, పోలం చిన్న, బొర్రా వాసు, రాజాల చిట్టిబాబు, బొమ్మిడి సత్యనారాయణ, కొయ్య రమణ, ఇసరపు వరప్రసాద్, కొల్లుబోయిన రాజు, భగవాన్, ఉప సర్పంచ్ కుమార్, బొర్రా వాసు, లచ్చబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఈస్ట్ క్రిస్టియన్ పేట ఎస్సీ హాస్టల్ తనిఖీ



### చేసిన..మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబు

**చిలకలూరిపేట అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని ఈస్ట్ క్రిస్టియన్ పేటలో గల ఎస్సీ హాస్టల్ (షెడ్యూల్డ్ కులాల వసతి గృహం)ను పురపాలక సంఘం కమీషనర్ పి. శ్రీహరి బాబు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులపై



ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్‌లో వసతి, పారిశుద్ధ్యం పరిశీలన సందర్భంగా కమీషనర్ శ్రీహరి బాబు హాస్టల్ గదులను, వంటశాల (కిచెన్), భోజనశాల (డైనింగ్ హాల్), మరియు పారిశుద్ధ్య (శానిటేషన్) పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను కూడా పరిశీలించి, హాస్టల్ నిర్వహణ తీరుపై పలు సూచనలు చేశారు.

**విద్యార్థులతో ముచ్చట...**

విద్యార్థులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సౌకర్యాలు, ఎదురవుతున్న సమస్యల గురించి అడిగారు. ఎటువంటి లోపాలు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అధికారులు, సిబ్బంది విద్యార్థుల పట్ల మరింత బాధ్యతగా వ్యవహరించి, మెరుగైన వసతులు కల్పించాలని ఆదేశించారు.

**సిబ్బందికి దిశానిర్దేశం...**

విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన భోజనం అందించాలని, హాస్టల్‌ను ఎప్పుడూ శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని కమీషనర్ ఆదేశించారు. ఎస్సీ హాస్టల్స్ పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని, ఆ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ తనిఖీలో హాస్టల్ వార్డెన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





ప్రధానమంత్రి నరేంద్ర మోది,శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మమల్లికార్జున స్వామి అమ్మవార్ల దర్శనార్థం రానున్న శుభ సందర్భంగా దేశం సుభిక్షంగా ఉండాలని దోర్నాల టు శ్రీశైలం టు వటర్లపల్లి రోడ్లు వెడల్పు చేస్తారని అనుకు ఎందుకే,ఇవే మా శుభాకాంక్షలు


Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559